జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 120 విశాఖపట్నం శుక్రవారం 14 జనవరి 2022 8 పేజీలు వెల : 5.00

## జగన్ పిలుపుతో పులకించిన చిరంజీవి



అమరావతి: మెగాస్టార్ చిరంజీవి, సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. చిరంజీవి గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా తాడేపల్లి సీఎం క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లారు. చిరంజీవికి జగన్ ఎదురెళ్లి స్వాగతం పలికారు. చిరంజీవిని చూడగానే 'రండి ఆచార్య.. ఎల్‌కమ్ ఆచార్యా' అంటూ జగన్ ఘన స్వాగతం పలికారు. దీంతో చిరంజీవి పులకించిపోయారు. చిరంజీవికి జగన్ లంచ్ ఏర్పాటు చేశారు. భోజనం చేస్తూ సినిమా టికెట్ల ధరలపై చర్చించారు. ఇద్దరూ గంటకు పైగా చర్చించారు. భేటీ అనంతరం గన్నవరం విమానాశ్రయం వద్ద చిరంజీవి మీడియాతో మాట్లాడారు. పండగ పూట విందుకు పిలిచి ఆప్యాయంగా మాట్లాడారని, అలాగే జగన్ సతీమణి భారతి దగ్గరుండి వడ్డించడం చాలా ఆనందంగా ఉందని చిరంజీవి అన్నారు. తిరిగి అపాయింట్‌మెంట్ ఎప్పుడు అని అడగ్గా.. 'ఎప్పుడంటే అప్పుడు భోజనానికి వచ్చేయండన్నా' అని జగన్ అన్నారని చిరంజీవి తెలిపారు. జగన్ ఆహ్వానం మేరకే ఆయనతో భేటీ అయ్యానని, ఆ భేటీ సంతృప్తికరంగా జరిగిందని తెలిపారు. జగన్ తనకు సోదర సమానుడని, సీఎం దంపతుల ఆతిథ్యం ఎంతో బాగుందని ప్రశంసించారు. (మిగతా 2లో..)



### తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన అటవీ విస్తీర్ణం

న్యూఢిల్లీ: రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లో అటవీ విస్తీర్ణం పెరిగిందని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ తెలిపారు. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2021ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా రిపోర్టులోని అంశాలను ఆయన వెల్లడించారు. దేశంలో 80.9 మిలియన్ హెక్టార్లలో అడవులు, చెట్ల విస్తీర్ణం పెరిగిందన్నారు. గడిచిన రెండేళ్లలో దేశంలో 2,261 చ.కి.మీ. మేర పెరిగిన అడవులు, చెట్ల విస్తీర్ణం పెరిగిందన్నారు. దేశంలో అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగి రాష్ట్రంగా మధ్యప్రదేశ్ (మిగతా 2లో..)

## కోవిడ్ వ్యాప్తి, నివారణా చర్యలపై ..
## సీఎంలతో ప్రధాని వర్చువల్ సమావేశం..




న్యూఢిల్లీ: దేశంలో కేవలం నెల రోజుల వ్యవధిలోనే కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 2 లక్షల దాటడంతో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. కోవిడ్ 19 పరిస్థితులపై ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రాల ముఖ్య మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరోనా వ్యాప్తిని నియంత్రించ డానికి రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ వర్చువల్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియ, రాష్ట్రాల ముఖ్య మంత్రులు పాల్గొన్నారు. కరోనా వ్యాప్తిని నిలువరించేందుకు అన్ని రాష్ట్రాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. అలాగే కేసులు భారీ సంఖ్యలో పెరుగుతున్న నేపథ్యంలో.. అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రులు, బెడ్స్, మెడిసిన్స్, ఆక్సీజన్, ఇతర మౌలిక వసతులను సిద్ధం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. (మిగతా 2లో..)

## కేజ్రీవాల్ వినూత్న ప్రయోగం..
### ప్రజలకే సీఎం అభ్యర్థి ఎంపిక ఛాన్స్..

ఢిల్లీ: ప్రజాభిప్రాయం మేరకే పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ తరపున సీఎం అభ్యర్థిని ప్రకటిస్తానని పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మేరకు 24 గంటల తర్వాత, ప్రజలు అభ్యర్థిని ఎంచుకోవడానికి ఓ ఫోన్ నంబర్ ను 70748 70748 ప్రారంభించారు. అనంతరం సీఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ.. సీఎం అభ్యర్థి ఎంపికకు పంజాబ్ ప్రజలు తమ ఎంపికను తెలియజేయడానికి కాల్/ మెసేజ్ లేదా వాట్సాప్ చేయాలని అన్నారు. 'పంజాబ్‌లోని 3 కోట్ల మంది ప్రజల నిర్ణయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని అనుకుంటున్నాము. జనవరి 17 సాయంత్రం 5 గంటలలోపు ప్రజలు తమ ఎంపికను తెలియజేయాలి. ప్రజల ఓటు ద్వారా సీఎం అభ్యర్థిని ఎంపిక చేసే పద్ధతిని ఉపయోగించడం ఇదే తొలిసారి' అని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అన్నారు. పంజాబ్ ఆప్ సీఎం అభ్యర్థిగా భగవంత్‌మాన్‌ను ఎంపిక చేస్తారని వస్తున్న ఊహాగానలపై కేజ్రీవాల్ క్లారిటీ ఇచ్చారు. 'భగవంత్ మాన్



నాకు అత్యంత ప్రియమైన వ్యక్తి. తలుపులు మూసి నాలుగు గోడల మధ్య ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేయవద్దని ఆయనే నాకు సూచించారు. సీఎం ఎంపిక కోసం ప్రజల్లోకి వెళ్లాలన్నది ఆయన ఆలోచనే అని అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు.

## బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం..
### పట్టాలు తప్పిన 12 బోగీలు

పశ్చిమ బెంగాల్ : పశ్చిమ బెంగాల్‌లో ఘోర రైలుప్రమాదం సంభవించింది. బికనీర్- గౌహతి ఎక్స్‌ప్రెస్ రైలు డొమోహని వద్ద అదుపుతప్పింది. రైలు పట్టాలు తప్పడంతో (మిగతా 2లో..)



### ఆప్, టీఎంసీ వల్ల బీజేపీయేతర ఓట్లలో చీలిక : చిదంబరం



న్యూఢిల్లీ : గోవా శాసన సభ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యేనని, ఆమ్ ఆద్మీ పార్టీ, టీఎంసీ తమ అభ్యర్థులను నిలపడం వల్ల బీజేపీయేతర ఓట్లలో చీలిక వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం అన్నారు. గోవాను గోవావారే పరిపాలించాలని ప్రజలకు చెబుతామని తెలిపారు. బీజేపీకి, ప్రభుత్వానికి వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నాయన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలను చేర్చుకుని, ఆ పార్టీతో సహా అన్ని ప్రతిపక్షాలతో పొత్తు పెట్టుకుంటామని టీఎంసీ ప్రకటించడంపై ప్రశ్నించినపుడు చిదంబరం నేరుగా (మిగతా 2లో..)

### నెలాఖరుదాకా విద్యాసంస్థలు మూతే

బెంగళూరు: కొవిడ్ కేసులు తీవ్రమవుతుండడంతో బెంగళూరు నగర వ్యాప్తంగా నెలాఖరు దాకా విద్యాసంస్థలు మూసివేస్తున్నట్టు ప్రాథమిక విద్యాశాఖ మంత్రి బీసీ నాగేశ్ ప్రకటించారు. బుధవారం అన్ని జిల్లాల డీడీపీఐ, బీఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాక మంత్రి బెంగళూరులో విద్యాసంస్థలను నెలాఖరుదాకా మూసివేయాలని తీర్మానించారు. కొవిడ్ కేసుల తీవ్రతను బట్టి తాలూకాలలో విద్యాసంస్థలను మూసివేసే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్ తరగతులు, ప్రత్యామ్నాయ బోధనా విధానాలపై చర్చించామన్నారు. జిల్లా అధికారులు, తహసీల్దార్లతోనూ మరోసారి సమీక్ష జరపాల్సి ఉందన్నారు. కొవిడ్ కేసులు పెరుగుతున్నా ఆసుపత్రులలో చేరేవారు తక్కువగా ఉండడంతో భయపడాల్సిన పనిలేదన్నారు. మొదటి, రెండో విడతలలో వైరస్ ప్రభావం తీవ్రంగా ఉండేదన్నారు. దేశంలోనే కాకుండా విదేశాలలోనూ ఒమైక్రాన్, థర్డ్‌వేవ్ ప్రభావం తీవ్రం అనిపించుకోలేదన్నారు. అయినా పిల్లల్లోనూ వైరస్ తీవ్రమవుతుండడంతో భౌతికంగా తరగతులు సమంజసం కాదనే నిర్ణయం తీసుకున్నామన్నారు.

## తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు..
### శ్రీవారి ఏకాంత సేవలో పాల్గొన్న సీజే ఎన్వీ రమణ..

తిరుమల :తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు ప్రారంభమయ్యాయి. బుధవారం అర్ధరాత్రి 12.05 గంటలకు శ్రీవారి వైకుంఠ ద్వారాన్ని తెరిచారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ధనుర్మాస పూజలు నిర్వహించారు. అనంతరం1.45 గంటల నుంచి శ్రీవారి దర్శనానికి అనుమతిచ్చారు. కాగా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. సతీమణితో కలిసి వైకుంఠ ద్వారం గుండా ఆలయ ప్రదక్షిణ చేసిన ఆయన ఏకాంత సేవలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అంతకుముందు తిరుమలకు చేరుకున్న సీజేకు



పద్మావతి అతిథి గృహం వద్ద పుష్పగుచ్ఛంతో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో జవహర్‌రెడ్డి, అదనపు ఈవో ధర్మారెడ్డి, సీవీఎస్వో గోపీనాథ్ జెట్టి తదితరులు స్వాగతం పలికారు. శ్రీవారి సేవలో ప్రముఖులు.. చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ దంపతులతో పాటు సుప్రీం కోర్టు మరో న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా, కర్ణాటక హైకోర్టు జస్టిస్ రితురాజ్ అవస్థి, త్రిపుర హైకోర్టు సీజే అమర్‌నాథ్ గౌడ్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఈశ్వరయ్య, జస్టిస్ కృష్ణమోహన్, జస్టిస్ దుర్గా ప్రసాద్, జస్టిస్ రమేశ్ తదితర న్యాయమూర్తులు వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఇక ఏపీ మంత్రులు నారాయణస్వామి, మేకపాటి గౌతమ్ రెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్, బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఆదిమూలపు సురేష్, గుమ్మనూరు జయరామ్, అనిల్ కుమార్ యాదవ్, సీదిరి అప్పలరాజు, అవంతి శ్రీనివాస్, (మిగతా 2లో..)

PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# కరోనా నిబంధనలకు దూరంగా జనాలు

శ్రీకాకుళం, జనవరి 13, :ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వీరవిహారం చేస్తోంది. అందుకే నైట్ కర్ఫ్యూ విధించింది. సంక్రాంతి సందర్భంగా రిలాక్సేషన్ ఇచ్చింది. ఇదే ఒమిక్రాన్, కరోనా మహమ్మారికి కలిసి వచ్చేలా కనిపిస్తోంది. ఏపీలోని శ్రీకాకుళంలో కరోనా బాధితులు లేని ఇల్లు లేదు . ఇబ్బంది పడని ఫ్యామిలీ కనిపించదంటారు. ఫస్ట్, సెకండ్ వేవ్ లో జనాల జీవితాలను ఛిద్రం చేసింది ఈ కోవిడ్ . అయినా ప్రజల తీరులో మార్పు రాలేదు. గతాన్ని మరచిన ప్రజలు, విచ్చలవిడిగా కోవిడ్ రూల్స్ బ్రేక్ చేస్తున్నారు. కనీసం మాస్క్ కూడా ధరించకుండా షాపింగ్ లకు ఎగబడుతున్నారు. ఒమిక్రాన్ రూపంలో పెనుముప్పు పొంచి ఉందన్న హెచ్చరికలను లైట్ తీసుకుంటున్నారు. ఆదివారం వస్తుందంటే చాలు షాపింగ్‌లంటూ షాపింగ్ మాల్స్, మార్కెట్లలో విచ్చలవిడిగా తిరిగేస్తున్నారు. సంక్రాంతి పండగ వచ్చేసింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారితో శ్రీకాకుళంలో జనం కిటకిటలాడుతున్నారు. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా నడుస్తున్న ప్రజలతో, రోడ్లు రద్దీగా మారుతున్నాయి. కిక్కిరిసిన కోనుగోలు దారులతో షాపింగ్ మాల్స్ దర్శనం ఇస్తున్నాయి . అంతా బావుంది కానీ, కొవిడ్ నిబంధనలు మాత్రం గాలికి వదిలేస్తున్నారు. కొవిడ్ వ్యాప్తి కంట్రోల్ కు మాస్క్ ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు. పది రూపాయల మాస్క్ తో ముక్కు, మూతి మూసుకోవడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారు పట్టణ జనం. కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ ముప్పు పొంచి ఉందని, మాస్క్ తప్పనిసరి అని మొత్తుకుంటున్నారు వైద్య నిపుణులు. శ్రీకాకుళం జిల్లాలో తాజా గణాంకాలు ప్రకారం కొవిడ్ మహమ్మారి కారణంగా ఇప్పటి వరకూ 792 మంది వరకూ మరణించారు. ఫస్ట్ , సెకెండ్ వేవ్ లలో 12లక్షల 38 వేల కేసులు జిల్లాలో నమోదయ్యాయి. థర్డ్ వేవ్ ముప్పు ఏ విధంగా ఉంటుందో ఊహకు అందడం లేదు. కానీ, ఉపద్రవం ముంచుకు రాకముందే జాగ్రత్తలు అవసరం. ఒమిక్రాన్ విజృంభిస్తున్న తరుణంలో కట్టడి చర్యలకు, ప్రభుత్వం మరోసారి ఉపక్రమించింది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలనే నిబంధనను విధించింది. మాస్క్ లేకుండా విచ్చలవిడిగా తిరిగే వారికి వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తుంది.పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజూ తనిఖీలు నిర్వహిస్తోంది. అయినా ప్రజలలో నిర్లక్ష్యం అడుగడుగునా కనిపిస్తుంది.. చాలామంది మాస్క్ లు పెట్టుకునేందుకు సుముఖత వ్యక్తం చేయటం లేదు .

కనీసం సభలు, శుభకార్యాలు, షాపింగ్ మాల్స్ లో కూడా మాస్క్ ధరించడం లేదు. థర్డ్ వేవ్ తప్పదని.. ఎవరికి వారు మాస్క్ ధరించి స్వీయ రక్షణ పొందాలని నిపుణులు సూచిస్తున్నారు. లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన అటవీ విస్తీర్ణం

(మొదటి పేజీ తరువాయి)

ఉందని ఆయన తెలిపారు. అటవీ విస్తీర్ణంలో ఏపీలో గరిష్టంగా 647 చ.కి.మీ మేర పెరుగుదల నమోదయిందని ఆయన పేర్కొన్నారు. తర్వాతి స్థానాల్లో తెలంగాణలో 632 చ.కి.మీ. మేర అటవీ విస్తీర్ణంలో పెరుగుదల నమోదయిందన్నారు. ఒడిశాలో 537 చ.కి.మీ. అటవీ విస్తీర్ణం పెరిగిందని మంత్రి భూపేంద్ర యాదవ్ తెలిపారు.

## తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు..

(మొదటి పేజీ తరువాయి)

చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, ఎంపీలు మార్గాని భరత్, కొత్త ప్రభాకర్, వెంకటేష్, ఎం.సత్యవతి, ఎమ్మెల్యేలు రోజా, శిల్పాచక్రపాణి రెడ్డి, బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ దంపతులు, మాజీ మంత్రి చినరాజప్ప, లక్ష్మీ పార్వతి, తెలంగాణ మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్ స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు





చీరాల(ఒంగోలు) : పేరాలలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో, వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఆలయ అర్చక స్వాములు రావులకొల్లు పరాంకుశం వెంకట రంగాచార్యులు, చెన్న కృష్ణమాచార్యులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఉత్తర ద్వార దర్శనంతో స్వామివారిని దర్శించుకొని, ప్రజల భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా దేవతామూర్తులను విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

## తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు



పర్చూరు(ఒంగోలు) : ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా, తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామిని, బాపట్ల పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, రేపల్లె శాసనసభ్యులు అనగాని.సత్యప్రసాద్, కొండేపి శాసన సభ్యులు డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, మాజీఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ముత్తముల అశోక్ రెడ్డి తదితరులు దర్శించుకున్నారు.

## జగన్ పిలుపుతో పులకించిన చిరంజీవి

(మొదటి పేజీ తరువాయి)

ఇండస్ట్రీకి సంబంధించిన అన్ని విభాగాల సమస్యలను కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. టికెట్ల వ్యవహారంపై చాలా రోజులుగా చిరంజీవి, జగన్‌ను కలిసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందలేదు. ఈ వ్యవహారం పొలిటికల్ టర్న్ తీసుకుంటున్న నేపథ్యంలో ఈ రోజు చిరంజీవి సీఎంతో భేటీ అయ్యారు. "సినిమావాళ్లకు బలుపు ఎక్కువ' అంటూ వైసీపీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలుగు సినీ పరిశ్రమ రగిలిపోయింది. పరిశ్రమలోని పెద్దలంతా తీవ్రస్వరం వినిపించారు. "చీప్‌గా దొరికామని నోరు జారొద్దు" అంటూ ప్రసన్నకుమార్‌రెడ్డికి దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ దీటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో చిరంజీవి, జగన్‌తో భేటీ ప్రధాన్యత సంతరించుకుంది.

## సీఎంలతో ప్రధాని వర్చువల్ సమావేశం..

(మొదటి పేజీ తరువాయి)

అలాగే వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. యుక్త వయస్కుల వారికి కూడా వ్యాక్సిన్ వేగంగా వేయాలని దిశానిర్దేశం చేశారు ప్రధాని రేంద్ర మోదీ. వ్యాక్సినేషన్‌లో ఏపీ టాప్.. ఇదిలాఉంటే.. ఈ వర్చువల్ సమావేశంలో దేశంలో కోవిడ్‌విస్తరణ పరిస్థితులను కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజంటేషన్‌ద్వారా వివరించింది. 15-18 ఏళ్ల మధ్య వయస్సు వారికి అధికంగా వ్యాక్సిన్లు వేసిన రాష్ట్రాల్లో ఏపీ టాప్‌లోని నిలిచిందని కేంద్ర ఆరోగ్య శాఖ పేర్కొంది. మొదటి డోస్ 100శాతం పూర్తిచేసిన రాష్ట్రాల్లో ఏపీ ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది.

## బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

పలువురు ప్రయాణికులు బోగీల్లోనే చిక్కుకున్నారు. దీంతో వీరికి తీవ్రగాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు.స్థానికుల సహాయంతో క్షత గాత్రులను ఆసుపత్రికి తరలించారు. సాయంత్రం ఐదుగంటలకు ప్రమాదం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. ప్రమాదం జరిగే సమయంలో ట్రైన్ 40 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. కాగా, రైలు ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. .. పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీతో మాట్లాడారు. రైలు ప్రమాదంపై మమత విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. రైలు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా, మరో 20 మంది గాయపడ్డట్లు అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు 5 లక్షలు, తీవ్రంగా గాయపడ్డవారికి ఒక లక్ష చొప్పున తక్షణ సహాయంగా రైల్వే అధికారులు ప్రకటించారు. కాగా, రైలు ప్రమాదంపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి స్పందించారు. శుక్రవారం ప్రమాద స్థలాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు.

## చంద్రయ్య హత్యలో దోషులను శిక్షించాలి

**- హత్యను ఖండించిన టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు(ఒంగోలు) : గుంటూరు జిల్లా గుండ్లపాడు మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రయ్య హత్యలో నిందితులను కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారు డిమాండ్ చేశారు. చంద్రయ్య హత్యను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తున్న వారిని భయపెట్టేందుకే హత్యాకాండ కు పాల్పడుతుందని ఆరోపించారు. పల్నాడులో ఇప్పటికే పదుల సంఖ్యలో రాజకీయ హత్యలు జరిగాయన్నారు. స్థానిక ఎన్నికల సమయంలో బోండా ఉమా, బుద్ధాపై దాడి చేశారని గుర్తు చేశారు. గతంలో దాడుల సమయంలోనే ప్రభుత్వం చర్యలు తీసుకుంటే అడ్డుకట్ట పడేదన్నారు. దాడులు చేస్తే పదవులు కట్టబెట్టే విష సంస్కృతి సరికాదన్నారు. చంద్రయ్య కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని ,చంద్రయ్య హత్యలో దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## డీఎస్పీ అశోక్ వర్ధన్ రెడ్డికి ఆమంచి పరామర్శ



చీరాల(ఒంగోలు) : పితృవియోగం పొందిన ప్రకాశం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ టి.అశోక్ వర్ధన్ రెడ్డిని, చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి, మాజీఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ గురువారం పరామర్శించారు. పొన్నూరు సమీపంలోని మామిళ్లపల్లి గ్రామానికి వెళ్ళి, అశోక్ వర్ధన్ రెడ్డి నివాసంలో, ఆయన తండ్రి శివారెడ్డి పార్థీవ దేహానికి, ఆమంచి కృష్ణమోహన్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం అశోక్ వర్ధన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. తాను అండగా ఉంటానని ఆమంచి ఆయనకు హామీ ఇచ్చారు. వైసిపి యువజన విభాగం నాయకుడు యాతం మేరిబాబు కూడా ఆమంచి వెంట ఉన్నారు.

## కాటా దంపతుల దాతృత్వం బేష్

కావలి జనవరి 13 ప్రజాపాలన ప్రతినిధి : కావలి పట్టణం పాతూరుకు చెందిన కావలి ఏఎంసి డైరెక్టర్ కాటా శ్రీనివాసులు రెడ్డి, మాధవి దంపతులు పురస్కరించుకొని వడ్డిపాలెం వద్ద స్నేహయూత్, ఫ్రెండ్లీ యూత్ కమిటీల నిర్వాహకులకు అన్నదాన కార్యక్రమాలకు చేయూతనివ్వడంతో పట్టణ ప్రజలు బేష్ అని కొనియాడుతున్నారు. బుధ,గురువారాల్లో అన్నదాన కార్యక్రమాలు భారీగా నిర్వహించడం జరిగింది. కావలి పాతూరులో ఇటీవల జరిగిన నడివీధి పోలేరమ్మ జాతరకు కూడా తమవంతు సహాయ సహకారాలు అందించారని తెలిసింది. పట్టణంలోని యువతను ప్రోత్సహించాలని క్రీడాకార్యక్రమాలకు కూడా చేయూతనివ్వడం విశేషం.

## శివరామకృష్ణం ఆద్వర్యంలో సేవా కార్యక్రమాలు



పశ్చిమగోదావరి జిల్లా దగ్గులూరు గ్రామంలో దివంగత నేతలు జియంసి బాలయోగి,కింజారపు యర్రంనాయుడు గారి స్పూర్తితో కలిదిండి శివరామకృష్ణంరాజు(ఇన్కంట్యాక్స్ ఇన్స్పెక్టర్-ముంబయి) గారి ఆద్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి గారు. ఈ సేవా కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు గారు,ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు మంతెన రామరాజు గారు పాల్గొన్న ఈ కార్యక్రమంలో హరీష్ బాలయోగి గారు మాట్లాడుతూ శివరామకృష్ణంరాజు ఎన్నో యేళ్ళగా ప్రతి సంక్రాంతికి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు కాని నేను ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా వుందని అన్నారు. భవిష్యత్తులో శివరామకృష్ణంరాజు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నాను.అనంతరం వికలాంగులకు ట్రై సైకిల్లను,వృద్దులకు చీరలు,దుప్పట్లు,ఉపాధి కల్పనకు ఉపయోగపడేలా కుట్టు మిషన్ లను,విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లను పంపిణీ చేశారు.

## 3వ వార్డులో సుకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



కావలి జనవరి 13 ప్రజాపాలన ప్రతినిధి :పట్టణంలోని 3వ వార్డులో ఏఎంసి చైర్మన్ మన్నేమాల సుకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలి కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి సుకుమార్ రెడ్డి హాజరై కేక్ ను కట్ చేసారు. అనంతరం అభిమానులు బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.పలువరుసన్మానించారు. యువకులు రక్తదానం చెసారు.రక్తదానం చేసిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ,కనుమర్లపూడి నారాయణ ,నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసిన కండ్లగుంట



కావలి, జనవరి 13 ప్రజాపాలన ప్రతినిధి : ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా బోగోలు మండలం కొండ బిట్రగుంట "శ్రీ ప్రసన్న వేంటేశ్వరస్వామి దేవస్థానం" కు వచ్చు భక్తులు కు రాయి విజయ్ యాదవ్ అధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కండ్ల గుంట.మదు బాబు నాయుడు, గ్రామ యువత పాల్గొన్నారు.

## ఆప్, టీఎంసీ వల్ల బీజేపీయేతర ఓట్లలో చీలిక : చిదంబరం

(మొదటి పేజీ తరువాయి)

స్పందించేందుకు నిరాకరించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను టీఎంసీ ఆకర్షించడం తమను తీవ్ర విస్మయానికి గురి చేసిందన్నారు. గ్రామ, బ్లాక్ స్థాయి కాంగ్రెస్ నేతలను సైతం టీఎంసీ చేర్చుకుంటోందన్నారు. గోవాలోని అన్ని శాసన సభ నియోజకవర్గాల్లోనూ పోటీ చేస్తామని టీఎంసీ మొదట్లో ప్రకటించిందని, అప్పట్లో ఆ పార్టీ దూకుడు చూస్తే అందుకు అనుగుణంగానే ఉండేదన్నారు. కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ సహా, ప్రతిపక్షాలతో పొత్తు పెట్టుకుంటామని చెప్పిందని అన్నారు. టీఎంసీ ఆకాంక్షల గురించి కాంగ్రెస్ నాయకత్వానికి తెలుసునని, స్పందిస్తుందని తాను భావిస్తున్నానని చెప్పారు. దీనిపై ఏఐసీసీ తనకు అధికారికంగా ఎటువంటి సూచనలు, సలహాలు ఇవ్వలేదన్నారు. టీఎంసీ గోవా ఇన్‌ఛార్జి మహువా మొయిత్ర ఇటీవల ఇచ్చిన ట్వీట్ ప్రతిపక్షాల ఐక్యతపై ఊహాగానాలకు బీజం వేసింది. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలతో టీఎంసీ మహా కూటమి ఏర్పాటవుతుందనే ప్రచారం జరుగుతోంది. అయితే ఏఐసీసీ జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) కేసీ వేణుగోపాల్ సోమవారం ఇచ్చిన ట్వీట్‌లో ఈ ప్రచారానికి తెర దించారు. సోమవారం జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీ టీఎంసీ, కాంగ్రెస్ కూటమి ఏర్పాటు అవకాశాల గురించి చర్చించినట్లు ప్రచారమవుతున్న వదంతులు పూర్తిగా నిరాధారం, అవాస్తవం అని తెలిపారు.

## రైతుబజార్ లో డ్వాక్రా మహిళలకు స్టాల్స్ పత్రాల పంపిణీ



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి జనవరి13:గన్నవరం రైతుబజార్ నందు 15మంది డ్వాక్రా మహిళలకు కేటాయించిన స్టాల్స్ పత్రాలను పంపిణీచేసిన గన్నవరం శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ గారు, కె. డి. సి. సి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు గారు, ఎంపీపీ అనగాని రవి గారు, జడ్పిటిసి అన్నవరపు ఎలిజబెత్ రాణి గారు, సర్పంచ్ నిడమర్తి సౌజన్య గారు, జెడ్. పి.కో.ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ గౌస్ గారు, నాయకులు తోట వెంకయ్య గారు తదితరులు పాల్గొన్నారు.



**గన్నవరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున ప్రత్యేక పూజలో కుటుంబ సభ్యులతో పాల్గొన్న గన్నవరం తాసిల్దార్ సిహెచ్ నరసింహారావు**

## లేపర్సి వ్యాధితో బాధపడుతున్న నిరుపేదలకు సహాయ సహకారాలు: సిఐ పి కృష్ణయ్య



బాపట్ల ప్రజాపాలన బ్యూరో :హొప్ మినిస్ట్రీస్ వారు భేతని కాలనిలో నీ కుటుంబాల కు బియ్యము, నిత్యావసర వస్తువులు,దుస్తులు పంపిణి కార్యక్రమము న కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ సిఐ పి కృష్ణయ్య చేతుల మీదుగా కిట్ల ను పంపిణి చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐ మాట్లాడుతూ లేపర్సి వ్యాధితో బాధపడుతున్న నిరుపేదల కు సహాయ సహకారాలు ను అందిస్తున్న హొప్ మినిస్ట్రీస్ సంస్ద ప్రతినిధి యల్లయా ను అభినందించారు.అదేవిధంగా తన వంతు సాయం క్రింద 20,000రూపాయల ఆర్థిక సహాయం ను బేతని కాలని అధ్యక్షుడు, పెద్దలకు అందజేశారు.అలాగే కాలని వాసులు ఏ సమస్యా పై తనవద్ద కు వచిన్న తప్పక సాయం చేస్తామని హామీనిచ్చారు.ఈసందర్భంగా ఆర్థిక సహాయం ను అందించిన సీఐ కృష్ణయ్య ను గ్రామ పెద్దలు ఘనంగా దుసాలవతోను,పూలమాలలతో ను సత్కరించి కృత్ణతల ను తెలిపారు.కాలని వాసులు తయారు చేసిన చేనేత సంచుల ను సీఐ పి కృష్ణయ్య కు అందజేసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్ద లు,కార్యక్రమ నిర్వాహకులు జే జాన్,పాస్టర్ శాంసన్,అడ్వకేట్ కమల్,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నేత దారుణ హత్య ను ఖండిస్తూన్నా: వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల ప్రజాపాలన బ్యూరో :మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, గుండ్లపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తోట చంద్రయ్య ని దారుణంగా హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు నుండి రాష్ట్రంలో శాంతి భద్రతల లేకుండా పోయాయి అని అన్నారు ప్రశాంతంగా ఉండే పల్నాడులో వైసీపీ నాయకులు హత్య రాజకీయాలను ప్రోత్సాహస్తున్నారు అని అన్నారు.

## డివిజన్‌లో నూతనంగా 12 కేసులు నమోదు: ఆర్‌డివో శ్రీనుకుమార్



గుడివాడ : గుడివాడ డివిజన్‌లో 12 కేసులు నమోదు అయినట్లు ఆర్‌డివో జి.శ్రీనుకుమార్ తెలిపారు. గురువారం స్థానిక డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ గుడివాడ డివిజన్‌లో కరోనా 12 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. పామర్రు 01, గుడివాడటౌన్‌లో 04, మండవల్లిలో 01, గుడివాడ రూరల్ 01, కైకలూరు 02, కలిదిండి 01, నందివాడ 01, పెద్దపారుపూడి 01 కేసులు నమోదు అయినట్లు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆయుర్వేద సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**బి జె పి ఎస్సీ మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జ్ డాక్టర్ లక్ష్మణ్ మేకల**



తాడేపల్లి,ప్రజాపాలన ప్రతినిధి: మండలం గుండిమెడ గ్రామంలో జాతీయ ఆయుర్వేద చర్మరోగ పరిశోధనా పరిషత్, ఆయుష్ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం వారి సహకారంతో ప్రాంతీయ ఆయుర్వేద చర్మరోగ పరిశోధనా సంస్థ విజయవాడ వారి ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల ఉపప్రణాళిక (ఎస్ సి ఎస్ పి) ద్వారా గుండిమెడ గ్రామం ఎస్సీ కాలనీలో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇన్ఛార్జి డాక్టర్ సిహెచ్ మురలీకృష్ణ మరియు ప్రాజెక్టు ఇంచార్జి డాక్టర్ సాయి ప్రసాద్ గారి నేతృత్వంలో డాక్టర్ కె హేమదుర్గా భవాని మరియు డాక్టర్ కె.వి శేషమ్మ మరియు వైద్య బృందంతో పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులుగా బిజెపి ఎస్సీ మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జ్ మరియు ఆలిండియా దళిత యాక్షన్ కమిటీ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేకల లక్ష్మణ్ పాల్గొని పేదలకు ఉచిత మందులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మేకల లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశంలో పేదలకు ఎస్సీ సబ్ ప్లాన్ ప్రణాళిక ద్వారా ఉచిత ఆయుర్వేద మందులు పంపిణీ చేస్తున్నారని, పేద ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. పేద ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించి ఉచితంగా ఆయుర్వేద పరీక్షలు మరియు మందులు ఉపయోగించుకోవాలని కోరారు ఈ సందర్భంలో మేకల లక్ష్మణ్ ప్రాంతీయ ఆయుర్వేద చర్మరోగ పరిశోధనా సంస్థ విజయవాడ మెడికల్ సిబ్బంది కి అభినందనలు తెలియజేశారు. ఈ హెల్త్ క్యాంపులో శ్రీరామ్, గ్రామ పెద్దలు గుండిమెడ కిషోర్, ఆశ వర్కర్ యం యేసురాణి, బాపిరెడ్డి, ఎం మరియదాసు గుండిమెడ గ్రామ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**ఈ పండుగ ప్రతి ఇంటా కొత్త ఆనందాలను తీసుకురావాలి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : తెలుగు వారి అతి పెద్ద పండుగ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు ఆకాంక్షించారు. తెలుగు నాట ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజానీకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనను విడుదల చేసింది. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక 'సంక్రాంతి'. కష్టించి పండించిన పంట సిరి చేతికొచ్చిన ఆనందంలో కళ్ళల్లో విరిసే కోటి కాంతులతో రైతన్నలు ఈ పండుగను జరుపుకుంటారు. కనుమ నాడు వ్యవసాయ నేస్తాలైన పశువులను పూజిస్తారు. భోగి మంటలు, వేకువజామునే తలంటు స్నానాలు, హరిదాసు కీర్తనలు, ఇంటి ముందు గొబ్బెమ్మలు, గాలి పటాల సందళ్లతో ఈ సంక్రాంతి పండుగ వెల్లివిరియాలి. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ పండుగ భోగ భాగ్యాలు, సిరి సంపదలను తీసుకురావాలి, భోగిమంటల్లో కష్టనష్టాలన్నీ అంతం కావాలి. రాష్ట్రంలోని ప్రతి పల్లె పాడిపంటలతో కళకళలాడుతూ రైతులు, గ్రామీణ వృత్తుల వారంతా సుఖసంతోషాలతో ఉండాలి. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి, సమాజ హితానికి ఈ సంక్రాంతి శుభకరం కావాలి, ఇంటింటా కొత్త ఆనందాలను నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కోవిడ్ మార్గదర్శకాలకు అనుగుణంగా పండుగ జరుపుకోవాలని ప్రజానీకానికి సూచించారు. రాష్ట్రాన్ని దేశంలో అగ్రపథాన నిలిపేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు దిగ్విజయంగా ముందుకు సాగేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించారు.

## కళాకారుల సమాఖ్య నూతన కార్యవర్గం ఎంపిక



గుడివాడ : కళాకారుల సమాఖ్య నూతన కార్యవర్గం ఎంపిక మాజీ అద్యక్షులు బి.రామమోహనరెడ్డి అద్యక్షతన గురువారం స్థానిక కైకాలకళామందిరంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కరోనా విజృంబించిన నేపద్యంలో నూతన కార్యవర్గం ఎంపిక వాయిదా పడిందన్నారు. లాక్ డౌన్ సమయంలో కళాకారులందరికీ దాతల సహకారంతో సమాఖ్య నిత్యావసరాలు, ఆసుపత్రిలో వున్నవారికి ఆర్ధిక సహాయం అందించిందన్నారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రావంగా ఆమోదం తెలిపారు. అద్యక్షులుగా విన్నకోట సత్యన్నారాయణ(బుజ్జి), ఉపాద్యక్షులుగా లోయ రాధాకృష్ణ, ఎల్.ప్రకాష్, కార్యదర్శిగా టి.ఎస్.బాబు, కోశాధికారిగా ఎ.సాంబశివరావు, సహాయకార్యదర్శిగా డి.వరలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.వి.సత్యం నిమితులైయారు. నూతన అద్యక్షుడిగా ఎన్నికైన బుజ్జి మాట్లాడుతూ కళాకారుల సంక్షేమమే ధ్యేయంగా తమ కార్యవర్గం పనిచేస్తుందన్నారు. విశ్రాంత డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి.జి. ఆంజనేయులు కళాకారుల ఐకమత్యం అనే అంశం పై ప్రసంగించారు. ఈకార్యక్రమంలో కళాకారుల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలుకు అతీతంగా ప్రాంత అభివృద్ధికి పాటుపడాలి: ఉయ్యూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మేడికొండ ముక్తేశ్వరరావు



ఉయ్యూరు ,ప్రజాపాలన ప్రతినిధి : రాజకీయాలు సోషల్ మీడియా పినమాల నాగ కుమార్ ఆధ్వర్యంలో ఉయ్యూరు రాజకీయాలు క్యాలెండర్ ఆవిష్కరణ కాన్సూర్ హబ్ హొటల్ నందు ఉయ్యూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మేడికొండ ముక్తేశ్వరరావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రాంత అభివృద్ధికి కలిసి పనిచేయాలి అని కోరారు .ఉయ్యూరు రాజకీయాలు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో 8వ వార్డ్ కౌన్సిలర్ ఎంఏ భేగ్ ,గెత్తం విజయకుమార్ ,పండలనేని చిరంజీవి ,తిరుమల శెట్టి శ్రీనివాసరావు (వాసు),ప్రముఖ న్యాయవాది సదర్ల ప్రసాద్ ,యం జి రవు,వెంట్రప్రగడ ఆంజనేయులు ,కాపవరపు ప్రసాద్ ,కొక్కిలిగడ్డ ప్రదీప్ ,బ్రహ్మేంద్ర నాయక్,పివి రమణ ,అబ్దుల్ రస్తుల్, మహంకాళి పణి,చేవ్నురి రవి సుధాకర్ ,వల్లభాపురుపు రత్నాకర్ మట్టా జగ్జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు .

## కరోనా వైరస్ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

**గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్**

**ట్రయేజ్ సెంటర్, ఐసియు బెడ్స్ పరిశీలించిన సబ్ కలెక్టర్**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సబ్ కలెక్టర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్ గురువారం నగరంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి ట్రయేజ్ సెంటర్ సెంటర్ ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ట్రయేజ్ సెంటర్ ను పక్కాగా నిర్వహించాలన్నారు. ట్రయేజ్ సెంటర్ లో విధుల్లో ఉన్న అధికారులు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. కరోనా వైరస్ కేసులు రోజువారీ పెరుగుతున్నందున అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. రోగులను పరీక్షించి వ్యాధి తీవ్రత ఆధారంగా చికిత్స చేయాలన్నారు. చికిత్సకు అవసరమైన అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రస్తుతం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు అందుబాటులో ఉన్న బెడ్స్ కు అదనంగా అవసరమైతే మరిన్ని బెడ్స్ సమకూర్చే విధంగా సిద్ధం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను సబ్ కలెక్టర్ జి ఎస్ ఎస్ ప్రవీణ్ చంద్ ఆదేశించారు.



# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 14, జనవరి 2022

## పంజాబీయులు మన సహోదరులు

దేశంలోని అన్ని రాష్ట్రాలూ దేనికవే ప్రత్యేకమైనవే అయినా, పంజాబ్ మరింత ప్రత్యేకమైనది. దేశ సరిహద్దులో ఉండటం వల్ల రక్షణ అనేది వారి రక్తంలో కలిసిపోయింది. దానికి సాక్ష్యంగా ఇప్పటికీ దేశ జనాభా ప్రాతిపదికన అత్యధిక శాతం మంది సైన్యంలో కొనసాగుతున్నది అక్కడి నుంచే. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఎందరో వీరులు ఇక్కడ ఉదయించారు. హరిత విప్లవం కాలంలో దేశానికి అన్నం గిన్నె అయింది ఈ రాష్ట్రమే. అలాగే ఇటీవలి రైతుల ఉద్యమాన్ని ముందుండి నడిపింది కూడా పంజాబీ రైతులే. అలాంటి వారిని ప్రధాని కాన్వాయ్‌ను అడ్డుకున్నారని ఆరోపిస్తూ కొంతమంది దేశద్రోహులుగా నిందిస్తున్నారుబీ ఇది తగని పని. అది వారి సమగ్రతను అనుమానించడమే. వారి త్యాగాల చరిత్రను అవమానించడమే. జనవరి 5వ తేదీన పంజాబ్‌లోని ఫిరోజ్ పూర్ జిల్లా సమీపంలోని పయరయన గ్రామం దగ్గర ఫ్లైఓవర్ పైన దాదాపు 20 నిమిషాల పాటు ప్రధాని నరేంద్ర మోదీ కాన్వాయ్ నిలిచిపోయిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న వీరుల సమాధి హుస్సేనివాలా దగ్గర జరిగే సభలో పాల్గొనడానికి వెళుతున్న ప్రధానికి ఎదురైన ఈ ఘటన యావత్ దేశంలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రైతులు అడ్డుకోవడం వల్లనే ప్రధాని కాన్వాయ్ ముందుకు వెళ్ళలేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే రైతాంగ ఉద్యమానికి సారథ్యం వహిస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా ఈ వాదనను ఖండించింది. ప్రధాని కాన్వాయ్‌ను రైతులు అడ్డుకోలేదనీ, ఆ దారిలో ప్రధాని వస్తున్న విషయం కూడా రైతులకు తెలియదనీ కిసాన్ మోర్చా జనవరి 6వ తేదీన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. అయితే ప్రధాని పర్యటనను వ్యతిరేకిస్తూ, నిరసనలు తెలియజేయాలని నిర్ణయించిన మాట నిజమనీ, జనవరి 2వ తేదీన గ్రామస్థాయిలో, 5వ తేదీన జిల్లా స్థాయిలో ప్రదర్శనలు నిర్వహించాలనీ నిర్ణయించినట్టు కూడా ఆ ప్రకటన తెలిపింది. నల్ల చట్టాల రద్దుతో పాటు, ధాన్యపు మద్దతు ధర ప్రకటించాలనీ, రైతులపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయాలనీ, ఇప్పటికీ జైళ్ళలో ఉన్న రైతాంగ నాయకులను విడుదల చేయాలనే డిమాండ్లతో ఈ నిరసనలు చేపట్టామనీ కిసాన్ మోర్చా వెల్లడించింది. కిసాన్ మోర్చా నుంచి వచ్చిన ప్రకటన వల్ల, కొన్ని పత్రికలు రాసిన కథనాల వల్ల రైతులకు నరేంద్ర మోదీ కాన్వాయ్‌ని అడ్డుకునే ఉద్దేశమే లేదని తెలుస్తున్నది. అయినా కొంతమంది అదేపనిగా ప్రధాని కాన్వాయ్‌ని అడ్డుకోవడం దేశ ద్రోహమనీ, వీళ్ళంతా జాతి వ్యతిరేకులనీ... ఇంకాస్త ముందుకు వెళ్ళి, సిక్కులు ఇతర దేశాలతో చేతులు కలిపి ప్రధాని పైన దాడి చేయాలనుకొన్నారనీ... ఇలా అనేక అసత్య ప్రచారాలు సోషల్ మీడియా వేదికగా చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి పంజాబ్‌లోని రైతులు, ప్రత్యేకించి సిక్కులు బలమైన శక్తిగా నిలబడ్డారు. అందువల్లే కావొచ్చు, సిక్కుల పైన గతం నుంచీ కొంత మందికి ఉన్న విద్వేషాన్ని మళ్ళీ మళ్ళీ రెచ్చగొట్టే ప్రయత్నం జరుగుతోంది. ఇది ఎంత మాత్రం సరైనది కాదు. సిక్కులు... ప్రత్యేకించి పంజాబ్ సిక్కులు మనం ఈ రోజు అనుకుంటున్న భారతదేశానికి ఎంతో సేవ చేశారు. ప్రాణాలను తృణప్రాయంగా భావించి బలిదానాలు చేశారు. ఈ రోజు మనం పిలుస్తున్న సిక్కు సంప్రదాయం, లేదా సిక్కు మతం ఆవిర్భవించిందే భారతదేశ రక్షణకు అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. భారతదేశానికి పంజాబ్ పశ్చిమంగా ఉండి, నిత్యం దాడులకు, యుద్ధాలకు గురైంది. అయితే వందల ఏండ్లుగా సాగుతున్న విదేశీ దాడులను ఎదుర్కోవాలంటే కుల వ్యవస్థ వల్ల ఉన్న అనైక్యత ఉండకూడదనీ, మూఢనమ్మకాలు సమసి పోవాలనీ, వందల దేవుళ్ళ పేరుతో విభజనకు గురవడం సరికాదనీ గురునానక్ గుర్తించారు. విదేశీ దాడులను ఆపాలన్న ఉన్నత లక్ష్యంతో క్రీ.శ.1469లో గురు నానక్ ప్రారంభించిన సిక్కు సంప్రదాయదాన్ని, ఏడవ గురువైన గురుగోవింద్ సింగ్ ఒక శక్తిమంతమైన మతంగా అభివృద్ధి చేశారు. చదువు, యుద్ధ విద్య, క్రమశిక్షణ, సత్‌ప్రవర్తనలో కాగిన ఒక జీవన విధానాన్ని గురుగోవింద్ సింగ్ ప్రబోధించారు. వీరివల్లనే భారత దేశం విదేశీయుల దాడులను ప్రత్యేకించి మొఘల్ దాడులను, బ్రిటిష్ దాడులను ఎదుర్కోగలిగింది. శత్రువుల గుండెల్లో భయోత్పాతాన్ని సృష్టించిన సిక్కుల త్యాగా లను చరిత్ర సుస్థిరం చేసింది. ఆ తర్వాత బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ కారుల్లో సిక్కుల పాత్ర చిరస్మరణీయం. ఉరికొయ్యల ఉయ్యాలలూగుతానని ప్రకటించిన నూనూగు మీసాల షాహీద్ భగత్ సింగ్ త్యాగం వెలకట్టలేనిది. భగత్‌సింగ్‌ను ఈ నేల ఏనాటికీ మరువజాలదు. లాల్, బాల్, పాల్ త్రయంలో లాల్‌గా పిలుచుకునే లాలా లజపతి రాయ్ పంజాబ్ బిడ్డనే విషయాన్ని మరువకూడదు. జలియన్ వాలా బాగ్ మారణకాండకు లండన్ వెళ్లి ప్రతీకారం తీర్చుకున్న ఉద్దండుడు ఉద్ధం సింగ్ సైతం ఈ గడ్డమీది వాడే. భారతదేశ విభజన సందర్భంగా వేలాదిమంది సిక్కులు మత కలహాలకు బలయ్యారు. భారతదేశ స్వాతంత్ర్యానంతరం రాజ్యాం గంలో పంజాబ్‌కు ప్రత్యేకంగా కొన్ని హక్కులు కల్పిస్తామని చెప్పి, ఆనాటి నాయకులు ఇచ్చిన మాట మరిచిపోయారు. దాంతో 1980 ప్రాంతంలో ఖలిస్తాన్ ఉద్యమం బయలుదేరింది. అది క్రమంగా హింసారూపం దాల్చింది. ఎందరో సిక్కు యువకులు టెర్రరిస్టులుగా ముద్రపడి ప్రాణాలు కోల్పోయారు. ఆ పగ, ప్రతీకారమే మన ప్రధాని ఇందిరాగాంధీ ప్రాణాలను బలిగొన్నది. ఆ తర్వాత మళ్ళీ ఢిల్లీలో సిక్కుల ఊచకోత జరిగింది. అయినప్పటికీ పంజాబ్ ప్రజలు, రైతులు దేశ ఆర్థికాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దేశం ఎదుర్కొన్న సమస్యల్లో ప్రధానమైనది ఆహార కొరత. అందుకుగాను దేశవ్యాప్తంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులను పెంచాలని అప్పటి ప్రభుత్వాలు నూతన వ్యవసాయ విధానాలను ప్రకటించాయి. దానిపేరే సస్యవిప్లవం. అందులో మళ్ళీ మొదటి వరసలో నిలిచింది పంజాబ్, హరియాణా రైతులే. 1970 నాటికి దేశంలోని ఆహార అవసరాలలో 70 శాతం అందించిన రాష్ట్రం పంజాబ్ ప్రాంతమేనంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఇది అందరికీ తెలుసు. ఒక రకంగా దేశాన్ని కాపాడింది పంజాబ్ మాత్రమేనంటే అనుమానం అక్కర్లేదు. అప్పటి నుంచి ఇప్పటివరకు పంజాబ్, హరియాణా దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్రను పోషిస్తున్నాయి. అదేవిధంగా మొదటగా చెప్పినట్లుగానే, ఇప్పటికీ దేశ రక్షణ కర్తవ్య నిర్వహణలో పంజాబ్, హరియాణా ప్రజల, ప్రత్యేకించి సిక్కుల పాత్రను విస్మరించలేం. ఇటీవల పార్లమెంటులో ప్రకటించిన సైన్యం వివరాల ప్రకారం మొత్తం దేశ సైన్యం 11 లక్షల 51 వేలు. ఇందులో 89, 088 మంది పంజాబీయులే. ఇది మొత్తం సైన్యంలో 7.7 శాతం. దేశ జనాభాలో పంజాబ్ జనాభా 2.3 శాతం. అంటే జనాభా దామాషా కన్నా 5.4 శాతం అధికంగా పంజాబీలు సైన్యంలో ఉన్నారు. సైన్యంలో పంజాబ్‌ది రెండోస్థానం. ఉత్తరప్రదేశ్‌ది మొదటిస్థానం. ఉత్తరప్రదేశ్ నుంచి సైన్యంలో ఉన్నవారు 1,67,000. కానీ దాని జనాభా దేశంలో 16.5 శాతం కాగా, సైన్యంలో వారు ఉన్నది 14.5 శాతం. అంటే జనాభా ప్రాతిపదికన 2 శాతం తక్కువ. అదేవిధంగా హరియాణా నుంచి సైన్యంలో ఉన్నవారి సంఖ్య 65, 978. కాగా దేశా జనాభాలో వారిది 2.09 శాతం. అయినా సైన్యంలో ఉన్నవాళ్లు 5.7 శాతం. అంటే దాదాపు మూడున్నర శాతం అధికం. పంజాబ్, హరి యాణాల్లో ఎక్కువ మంది సిక్కులు ఉన్నారనే విషయాన్ని మరవద్దు.

## అనుకున్నదొకటీ అయ్యింది ఒకటీ.. బోల్తా కొట్టిందిలే అమెరికా రాబందు...!




ప్రపంచ వాణిజ్య సంస్థలో చైనా సభ్యత్వం పొంది (2001) రెండు దశాబ్దాలు గడిచింది. ఈ కాలంలో జరిగిన పరిణామాలు, పర్యవసానాలేమిటి అనే సింహావలోకనం జరుగుతోంది. చైనా సంస్కరణలకు నాలుగు దశాబ్దాలు దాటాయి. సోషలిస్టు బాటను వదలి ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరిస్తున్నదని చెప్పేవారు కొందరు మనకు తారసపడతారు. తమవైన లక్షణాలు కలిగిన సోషలిస్టు సమాజ నిర్మాణం అని చైనా చెబుతోంది. నిజంగా పెట్టుబడిదారీ బాటనేపడితే మిగతా దేశాలు ఎదుర్కొన్న స్వభావసిద్ధ సంక్షోభాలకు దూరంగా ఎలా ఉండగలిగింది? అమెరికా, ఇతర సామ్రాజ్యవాదులు అందరూ ఒక్కటై ఎందుకు కత్తులు దూస్తున్నారు? ఏ మార్కెట్లను పంచుకొనే దగ్గర విబేధాలు తలెత్తినట్లు? ఇవన్నీ ఆలోచించాల్సిన, తర్కించాల్సిన అంశాలు. చైనా మిగతా దేశాలు ప్రత్యేకించి అమెరికాతో ముడిపడిన కొన్ని అంశాలను చూద్దాం. ఇతర దేశాల ఉత్పత్తులను కాపీ కొట్టి స్వల్ప మార్పులను చేసి స్వంత నవకల్పనలుగా చెప్పుకొంటోంది అన్నది చైనాపై ఒక ప్రధాన ఆరోపణ. పదిహేను లక్షల సంవత్సరాల క్రితం నుంచి కొనదేలిన రాతి ముక్కలను గొడ్డళ్లుగా వినియోగించటం ప్రారంభించగా, పిడితో ఉన్న గొడ్డలి క్రీస్తుపూర్వం ఆరు వేల సంవత్సరాల నుంచి ఉనికి లోకి వచ్చింది. ఇప్పుడు ఎన్నిరకాల గొడ్డళ్లు, పిడులు ఉన్నాయో తెలిసిందే. ఎవరిని ఎవరు కాపీ కొట్టినట్లు? చైనాలో కొత్తగా కనుగొన్నవేమీ లేవా? చైనీయులు కాపీ గొట్టటం తప్ప మరేమీ చేయటం లేదని అమెరికా అధికారులు, కొందరు మేధావులు చెబుతుండగానే వారి ఊహకు అందని రీతిలో చైనాలో నవకల్పనలు జరుగుతున్నాయి. తన అవసరాలకు అనుగుణంగా చైనా వాటిని మార్చుకుంటోంది. సీ జిన్‌పింగ్ అధికారానికి వచ్చిన తొలి రోజుల్లోనే చైనా లక్షణాలతో కూడిన స్వతంత్ర నవకల్పనలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. దానికి అనుగుణంగానే పెద్ద మొత్తాలలో పరిశోధన–అభివృద్ధికి నిధులు కేటాయించారు, 2030 వరకు ఒక కార్యాచరణను కూడా రూపొందించారు. పది సంవత్సరాల క్రితం ప్రపంచ నవకల్పన సూచికలో 43వ స్థానంలో ఉన్న చైనా...2020లో 14వ స్థానంలో ఉంది. జిన్‌పింగ్ అధికారానికి రాక ముందు కూడా శాస్త్ర, సాంకేతిక రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు. 'ఉరు చాట్' పేరుతో ఉన్న యాప్ నేడు చైనా జన జీవితాలతో విడదీయరానిదిగా ఉంది. ఆహార ఆర్డర్ల మొదలు బిల్లుల చెల్లింపు, చివరికి విడాకులు, వీసా దరఖాస్తులను కూడా దాని ద్వారా పంపవచ్చంటే పట్టణ–గ్రామీణ తేడాల్లేకుండా అందరికీ అందుబాటు లోకి వచ్చిన యాప్ మరొకటి ప్రపంచంలో లేదంటే అతిశయోక్తి కాదు. 2019లో నిర్వహించిన ఒక సర్వే ప్రకారం మూడు నెలల కాలంలో 95 శాతం మంది ఒకసారైనా ఆన్‌లైన్ చెల్లింపులు చేసినట్లు తేలింది. సగటున ఒక వినియోగదారుడు రోజుకు నాలుగు లావాదేవీలు జరిపారు. అమెరికాలో 2018 నాటి వివరాల మేరకు ఐదో వంతు మంది అమెరికన్లు ఒక్కసారి కూడా మొబైల్ చెల్లింపులు చేయలేదు. పెట్టుబడిదారీ విధాన సమర్థకులు చెప్పే అంశాలలో ప్రభుత్వ రంగం నవకల్పనలకు అనువైనది కాదు, ప్రయివేటువారే చేయగలరు అన్నది ఒకటి. బహుళ పార్టీల ప్రజాస్వామిక వ్యవస్థలున్న దేశాల్లోనే విశ్వవిద్యాలయాలు నవకల్పనల కేంద్రాలుగా ఉంటాయి అన్న భావనలను చైనా వమ్ము చేసింది. స్మార్ట్ సిటీ పేటెంట్లకు సంబంధించి కూడా చైనా ఎంతో ప్రగతి సాధించింది. అక్కడి మార్కెట్ విలువ లక్ష కోట్ల డాలర్లని అంచనా. ప్రపంచం లోని స్మార్ట్ సిటీ పేటెంట్లు ఎక్కువగా ఉన్న పది అగ్రశ్రేణి కంపెనీలలో చైనా ప్రభుత్వ రంగ సంస్థ 'స్టేట్ గ్రిడ్ కార్పొరేషన్' ప్రథమ స్థానంలో ఉంది. 2020 నవంబరు నాటికి ఉన్న సమాచారం ప్రకారం దీనికి 7,156 పేటెంట్లు ఉండగా రెండవ స్థానంలో ఉన్న దక్షిణ కొరియా ప్రయివేటు కంపెనీ శాంసంగ్‌కు 3,148 ఉన్నాయి. చైనా తరహా స్మార్ట్ సిటీ కాంట్రాక్టులను పలు దేశాల్లో చైనా కంపెనీలు దక్కించుకున్నాయి. దీని అర్థం శాస్త్ర, సాంకేతిక రంగాలలో అమెరికా, ఇతర ఐరోపా దేశాలను చైనా అధిగమించిందని కాదు. కొన్ని రంగాలలో అది వెనుకబడే ఉంది. 2018లో విద్యా మంత్రిత్వ శాఖ 35 కీలక మైన టెక్నాలజీలను స్థానికంగా తగినంత నాణ్యత లేదా తగు మొత్తంలో ఉత్పత్తి చేయలేకపోతున్నట్లు ఒక సమాచారంలో పేర్కొన్నది. వాటిలో హెవీ డ్యూటీ గ్యాస్ టర్బైన్లు, హై ప్రెషర్ పిస్టన్ పంప్స్, కొన్ని బేరింగ్స్‌కు అవసరమైన ఉక్కు, ఫొటోలిథోగ్రఫీ మెషిన్లు, కీలక పరిశ్రమల సాఫ్ట్‌వేర్ల వంటివి వాటిలో ఉన్నాయి. డోనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధానికి ముందు నుంచే అమెరికా సాంకేతిక దాడి మొదలెట్టింది. దానిలో భాగంగా 2016 తరువాత రెండు దేశాల సాంకేతిక రంగ పెట్టుబడులు 96 శాతం తగ్గాయి. అప్పటి నుంచి ఇతర వనరుల నుంచి వాటిని సేకరించేందుకు, స్వంతంగా అభివృద్ధి చేసుకొనేందుకు చైనా పూనుకుంది. కేవలం తమను కాపీ చేస్తోందని అమెరికా, తదితర దేశాలు అనుకుంటూ కూర్చుంటే వారు బావిలో కప్పల మాదిరి ఉన్నట్లే. టెలికాం రంగంలో 5 జి, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొన్ని రంగాలలో చైనా ముందున్నది. మరి దాన్ని ఎక్కడి నుంచి కాపీ చేసిందని చెబుతారు. చైనా, భారత్ రెండూ సంస్కరణలల్లో భాగంగా విదేశీ పెట్టుబడులు, కంపెనీలను ఆహ్వానించాయి. కానీ ఇవి రెండూ చైనా వైపే మొగ్గుచూపాయి. కరోనా కారణంగా సరఫరా వ్యవస్థలు దెబ్బతినటం, అమెరికాలో పెరుగుతున్న అసంతృప్తి నేపథ్యంలో ఇటీవల చైనా నుంచి కంపెనీలు తరలిపోతున్నాయని ప్రచారం చేశారు. కొన్ని అమెరికన్ కంపెనీలు చైనా నుంచి తరలిపోవాలనే ఆలోచనలు చేసినప్పటికీ అవి స్వదేశానికి లేదా సరిహద్దులో ఉన్న మెక్సికో గురించి పరిశీలిస్తున్నాయి తప్ప మనల్ని అసలు పరిగణన లోకి తీసుకోవటం లేదు. విదేశాల నుంచి అమెరికా తిరిగి వచ్చిన కంపెనీలు, ఎఫ్‌డిఐ కారణంగా 2020లో కొత్తగా ఉత్పాదక రంగంలో 1,60, 649 మందికి ఉపాధి వచ్చినట్లు ఒక పరిశీలన వెల్లడించింది. 2022లో రెండు లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అంచనా. గతంలో కోల్పోయిన ఉపాధితో పోల్చితే ఇది నామమాత్రం. అలా వచ్చిన కంపెనీల్లో 60 శాతం విదేశాల్లో వేతనాలను, వస్తువులను తమ దేశానికి తరలించాలంటే అయ్యే రవాణా ఖర్చులను ప్రధానంగా పోల్చుకున్నాయి. దక్షిణ చైనా సముద్రంలో పెరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా రవాణా ఓడల లభ్యత కూడా అనిశ్చితిలో పడుతుందని కూడా అంచనా వేస్తున్నారు. గతేడాది సెప్టెంబరులో ఆసియా నుంచి అమెరికా లోని పశ్చిమ తీరానికి ఒక 40 అడుగుల కంటైనర్‌లో సరకు రవాణాకు ఇరవై వేల డాలర్లు గరిష్టంగా పలికింది. ఈ ఏడాది జనవరి తొలివారంలో స్పాట్ రేటులో 14,487 డాలర్లుగా ఉంది. అవే వస్తువులను పక్కనే ఉన్న మెక్సికోలో తయారు చేస్తే సరకును బట్టి 1,600 నుంచి 1,800 డాలర్లకు ఒక ట్రక్కు వస్తుంది. పరిశ్రమలు తిరిగి వస్తే దేశ ఆర్థికరంగం లోకి రానున్న కొద్ది సంవత్సరాల్లో 443 బిలియన్ డాలర్లు వస్తాయని కూడా ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. తిరిగి రాదలుచుకున్న కంపెనీలను ఎక్కడ ఏర్పాటు చేయాలన్న సమస్యను కూడా ఎదుర్కొంటున్నాయి. కంపెనీలు వచ్చినా ఎందరికి ఉపాధి కల్పిస్తాయి అన్న ప్రశ్న కూడా ఎదురవుతోంది. ఆధునిక యంత్రాలు, రోబోలు, కంప్యూటర్లతో నడిచే ఫ్యాక్టరీలో కార్మికులు పరిమితంగా ఉంటారు. ప్రస్తుతం ఉన్న గోడౌన్లు, భవనాలను అమెజాన్ వంటి కంపెనీలు ప్రధాన పట్టణాలన్నింటా ఇప్పటికే తీసుకున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసే వాటికి నిర్మాణ ఖర్చు, స్థలాల లభ్యత అంశాలు ముందుకు వస్తున్నాయి. అమెరికాకు పునరాగమన చర్చ ఉన్నప్పటికీ ఇప్పటికిప్పుడు పోలోమంటూ తిరిగి వచ్చే అవకాశాలు పరిమితమే అనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. చైనాలో చౌకగా దొరికే శ్రమశక్తి, మార్కెట్‌ను ఆక్రమించుకొనే లక్ష్యంతోనే ఐరాస, ప్రపంచ వాణిజ్య సంస్థలో సభ్యత్వం ఇచ్చేందుకు అమెరికా అంగీకరించింది తప్ప మరొక మహత్తర లక్ష్యం లేదు. కానీ అనుకున్నదొకటీ, అయ్యింది ఒకటీ అన్నట్లుగా ఇప్పుడు అమెరికన్లు గుండెలు బాదుకుంటున్నారు. చైనాను దారికి తెచ్చేందుకు వేసిన ఎత్తులూ, జిత్తులు, బెదిరింపులు, బుజ్జగింపులు ఏవీ మొత్తం మీద పని చేయటం లేదు. దెబ్బకు దెబ్బ తీస్తున్నప్పటికీ చైనా నుంచి అమెరికా దిగుమతులు పెరుగుతూనే ఉన్నాయి. కారణం చైనా మీద ప్రేమ దోమా కాదు. ఇప్పటికీ ముందే చెప్పుకున్న రవాణా ఖర్చు ఉన్నప్పటికీ అక్కడి నుంచి సరకులను దిగుమతి చేసుకుంటే అమెరికన్లకు 30–35 శాతం ఉత్పత్తి ఖర్చు కలసి వస్తోంది. గతంతో పోలిస్తే అమెరికా నుంచి వస్తున్న వస్తువులపై ఆంక్షలేమీ పెట్టకపోయినా, స్వంతంగా రూపొందించుకున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చైనా నానాటికీ స్వయం సమృద్ధం అవుతున్న కారణంగా హైటెక్ ఉత్పత్తుల దిగుమతులు తగ్గి అమెరికా వాణజ్య లోటు పెరుగుతూనే ఉంది. ఇప్పటికిప్పుడు చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులలో నాలుగో వంతు నిలిపివేస్తే అమెరికాకు ప్రారంభంలో 35 శాతం ఖర్చు పెరుగుతుందని అంచనా. విధిస్తున్న షరతులకు బదులు స్థానిక కొనుగోళ్లను ప్రోత్సహించాలని స్థానిక కంపెనీలు కోరుతున్నాయి. కొందరైతే చైనా కంపెనీలనే తమ గడ్డ మీదకు ఆహ్వానిస్తే సరఫరా సమస్యలు తలెత్తవని చెబుతున్నారు. ఆ మేరకు ఫుయావో గ్లాస్ అనే చైనా కంపెనీ అమెరికాలో ఉత్పత్తి చేస్తోంది. అదే విధంగా ఎక్సకవేటర్ కంపెనీ కూడా పని చేస్తోంది. ఇది కొత్త పరిణామం. ఇతర దేశాలతో అమెరికా చేసే వాణిజ్యం వలన దానికి జీడీపీ విలువలో రెండు నుంచి ఎనిమిది శాతం వరకు లబ్ధి కలుగుతున్నది. అది అప్పనంగా వచ్చినట్లే కదా అని చూసుకున్నారు తప్ప దాని వలన తమ జనాలు కోల్పోయే ఉపాధిని అక్కడి పెట్టుబడిదారీ విధానం పట్టించుకోలేదు. ప్రపంచ వాణిజ్య సంస్థలో చైనా చేరినప్పటి నుంచి ఇరవై సంవత్సరాల్లో ... వాణిజ్య లోటు ఏర్పడడంతో పాటు 37 నుంచి 65 లక్షల ఉద్యోగాలు అమెరికాలో గల్లంతైనట్లు అంచనా. మన దేశంలో సంస్కరణల పేరుతో విదేశాలకు మార్కెట్ తెరిచిన తరువాత వారి షరతులను మన మీద రుద్దారు. వాటికి అనుగుణంగా మన ప్రభుత్వ రంగ సంస్థలను పథకం ప్రకారం నీరుగార్చారు. ఇప్పుడు తెగనమ్మేందుకు పూనుకున్నారు.

చైనాలో కూడా అదే చేయవచ్చని తప్పుడు అంచనా వేశారు. కానీ జరిగింది అది కాదు. అమెరికా, ఇతర దేశాలు తమ వస్తువులు, సంస్థలకు ఎంత మేరకు ప్రవేశం కల్పిస్తాయో ఆ మేరకే తానూ అనుమతించింది. తమ దగ్గరకు రావాలని కోరుకున్న కంపెనీలు సాంకేతిక పరిజ్ఞానాన్ని తమతో పంచుకోవాలన్న షరతు విధించింది. విదేశీ కంపెనీల నుంచి ప్రభుత్వ కొనుగోళ్లకు అవకాశం ఇవ్వలేదు. ప్రభుత్వ రంగ సంస్థలకు సబ్సిడీలను కొనసాగించింది. తమ దగ్గర నుంచి కొనుగోలు చేసిన విలువగల సరకులను దిగుమతి చేసుకున్న దేశాల నుంచి కొనాల్సిన అగత్యం తమకు లేదని స్పష్టం చేసింది.

### కాంతులీనని సంక్రాంతి

ఆశల దారుల్లో దౌడు తీయాల్సిన
బతుకు గుఱ్ఱం కకావికలంగా
కొయ్య గుఱ్ఱంలా ఆగిపోయింది!

అమ్ముడుపోని ఆశల ధాన్యం
కల్లంపైనే కడు దు:ఖాన్ని మోస్తూ
అచేతంగా రైతు దీనపాటను అందుకొంది

ఇంట ముంగిట గొబ్బెమ్మలు
గగుర్పాటు దృశ్యాల్ని
అలుముకొన్నాయి
రంగుల రంగవల్లులు
కళ తప్పి పండుగను మోస్తున్నాయి

కాడి లేని పల్లె కరి మబ్బులా
నిశ్శబ్దాన్ని పులుముకుంది
వచ్చే వసంత కాంతులు
సరికొత్త సంక్రాంతులై
మనిషి మనుగడకు
నవ కాంతులై నిలవాలి..!

### నైరాశ్య ఈశాన్యం



అక్కడ వీచిన విషగాలులకు
విస్మయం చెంది
లేత కుసుమాలు రాలిపోతున్నాయి
ఇక్కడ వీచిన అభిమాన గాలులకు
పులకించిన కప్పల చెరువులో
పద్మాలు వికసిస్తున్నాయి..

ఈశాన్యంలో వీస్తున్న వైషమ్యాలకు
నలువైపులా నైరాశ్యం అలుముకొని
ఆత్మవిశ్వాసపు కుంచె
భవిష్యత్తు కేన్వాసుపై
శూన్యచిత్రాన్ని గీస్తోంది

అల్లరి మూకల సౌజన్యంతో
అన్యాయం నేల విడిచి చేస్తున్న
వికృత విన్యాసాలకు
మానవత్వం విద్వేషాగ్ని చితిమంటల్లో
కాలి బూడిదౌతుంది

రాక్షసత్వం మెండుగా నిండు ప్రాణాల్ని
కుండలను పగులగొట్టినట్టు
గాల్లో కలిపేస్తుంటే,
బలహీనుల్ని బూటుకాలి కింద
నలిపేస్తోంది..

దాతృత్వాన్ని మాతృత్వంలా భావించి
నిరుపేదలకు సేవచేస్తుంటే
అనుమానపు వేళ్ళు ఆ వైపులేచి
పలు అవమానాలకు గురిచేస్తోంది

యావత్సంపదను స్వార్థపు యావతో
అడుగడుగునా దాచిపెట్టి
వారి అడుగులకు మడుగులొత్తితే
అందలమెక్కిస్తోంది..

అన్ని వేదికలపై అంగాంగ ప్రదర్శనను
హంగు ఆర్భాటాలతో హొయలొలికిస్తూ
అంగరంగ వైభవంగా చేస్తే
జేజేలు పలుకుతోంది..!

..వ

# రామ్మోహన్ నాయుడు సేవలు ప్రశంసనీయం



నరసాపురం, జనవరి 13 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ పేదలకు అండగా ఉంటుందని పేద ప్రజలకు పార్టీ నేత కొవ్వలి రామ్మోహన్ నాయుడు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని నరసాపురం మండల తెదేపా అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు (శీను) అన్నారు. గురువారం మండలంలోని పెదమైనవానిలంక గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో పార్టీ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆర్థికసహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో వాతాడి ఉమా మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో, పేదలకు సేవలు అందించడంలో తెలుగుదేశం పార్టీ ముందుందన్నారు. పేదలను ఆదుకునేందుకు పార్టీ తరఫున మరింతమంది దాతలు ముందుకు రావాలని అన్నారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు సూచనల మేరకు గత కొద్దిరోజులుగా తమ పార్టీ నాయకుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు సహకారంతో చేస్తున్న ఉచిత వైద్య సేవలు ప్రశంసనీయమని అన్నారు. శిబిరంలో అవసరమైనవారందరికీ కళ్ల జోళ్ళ ఉచితంగా ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఇదే స్ఫూర్తితో పేద ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు తిరుమాని అర్జునరావు, శంకరపు వెంకటేశ్వర్లు, అందే రామకృష్ణ, తిరుమాని ముత్యాలరాజు, పొన్నమండ నరసింహస్వామి, తిరుమాని కృష్ణంరాజు, తిరుమాని ఏడుకొండలు, తిరుమాని శ్రీను, సంకు భాస్కరనాయుడు, ముస్కుడి రవి, గళ్ళ బాబ్జి, మల్లాడి మూర్తి పాల్గొన్నారు.

## చంద్రయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్న డా. చదలవాడ



నరసరావుపేట. ప్రజాపాలన :చంద్రయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నా నాని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. వెల్దుర్తి మండలంలో చంద్రయ్య హత్య దారుణమని అన్నారు .హత్యకు పాల్పడినవారిని వెంటనే అరెస్టు చేయాలని, ప్రతిపక్షం గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని ఎండగడుతున్న వారిపై దాడులు చేస్తున్నారు.నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాచదలవాడ అరవింద బాబు అన్నారు.

## జి.వి.ఆర్ కు పలువురు ప్రముఖుల నివాళులు



భీమవరం, జనవరి 13 (ప్రజాపాలన ప్రతినిధి) : మున్సిపల్ మాజీ చైర్మన్, రాజకీయ ఉద్దండులు గ్రంధి వెంకటేశ్వరరావు ఇకలేరనే వార్తతో దిగ్భ్రాంతి చెందామని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. గురువారం భీమవరం వచ్చిన ఆమె శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ నివాసంలో జివిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గురువారం గ్రంధి శ్రీనివాసును పరామర్శించిన వారిలో సీనియర్ జడ్జి పొడుగు రాంప్రసాద్, నరసాపురం పార్లమెంటరీ వైసిపి అధ్యక్షులు గోకరాజు రంగరాజు, ఉండి నియోజకవర్గ వైసీపీ ఇన్ చార్జ్ గోకరాజు రామరాజు, ఆనంద కృష్ణంరాజు లు ఉన్నారు.

## ఓటమి భయంతోనే పల్నాడులో హత్యా రాజకీయాలు చేస్తున్నారు: ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట:(ప్రజాపాలన)మాచర్ల నియోజకవర్గంలో, వెల్దుర్తి మండలం, గుండ్లపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు తోట చంద్రయ్య హత్యను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హత్యకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. ప్రతిపక్షం గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ఎండగడుతున్న వారిపై దాడులు చేస్తున్నారని, ఓటమి భయంతోనే పల్నాడులో హత్యారాజకీయాలు చేస్తున్నారని ప్రత్తిపాటి ఆరోపించారు. బ్రహ్మారెడ్డికి ప్రజాదరణ చూసి ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు.పదవుల కోసమే పల్నాడు నేతలు హత్యా రాజకీయాలు చేస్తున్నారని బలహీనవర్గాలకు చెందిన టీడీపీ నేతలను పొట్టనపెట్టుకున్నారని అటువంటి వ్యక్తులను తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. చంద్రయ్య కుటుంబానికి టీడిపి అండగా ఉంటుంది ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.

# జోయాలుక్కాస్, నిజామాబాద్ షోరూం బంగారు ఆఫర్ తో పునః ప్రారంభిస్తోంది!



నిజామాబాద్,జనవరి13:: వరల్డ్స్ ఫేవరెట్ జ్యువలెరీ షోరూం, జోయాలుక్కాస్ తమ అమరావతి మెయిన్ రోడ్, నిజామాబాద్ షోరూంని పూర్తిగా నవీకరించిన తరువాత పునః ప్రారంభిస్తోంది. కొత్తగా నవీకరించబడిన షోరూం జ్యువెలరీ ప్రేమికులు అందరి షాపింగ్ అనుభవాన్ని ఖచ్చితంగా మెరుగుపరుస్తుంది. నవీకరించబడిన షోరూం హైదరాబాద్ రోడ్, నిజామాబాద్ లో ఉంది మరియు గొప్ప ప్రారంభోత్సవం 12, జనవరి 2022న ఉదయం 11.30కి ఆరంభమవుతుంది. ప్రముఖ డిజైనర్లలో ఒకరు ప్రీమియం మరియు ఆధునిక ఇంటీరియర్లతో షోరూంని పునః రూపకల్పన చేసారు. కస్టమర్లని ఆహ్వానించడానికి మరియు వారి సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని, మేము షాపింగ్ స్థలాన్ని పెంచాము మరియు కావల్సినంత పార్కింగ్ స్థలాన్ని కూడా కేటాయిస్తున్నాము. షోరూంని సందర్శించండి మరియు తరగతిలో ఉత్తమమైన జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని పొందండి మరియు సంప్రదాయబద్ధమైన కొత్త జ్యువెలరీ శ్రేణిని మరియు ఇతర సూక్ష్మంగా డిజైన్ చేసిన కలక్షన్స్ ని కూడా తనిఖీ చేయండి. నిజామాబాద్ షోరూం యొక్క గొప్ప పునః ప్రారంభోత్సవం యొక్క గౌరవార్థం మరియు మకర సంక్రాంతి యొక్క శుభప్రదమైన సందర్భంలో మేము ప్రత్యేకమైన పరిమితి సమయం ఆఫర్ తో మా కస్టమర్లని గౌరవిస్తున్నాం! మా అన్ని జ్యువెలరీ కలక్షన్స్ కోసం గోల్డ్, డైమండ్, ప్రెషస్, వెండి పై మజూరీ ఛార్జీలు పై ఫ్లాట్ 30% డిస్కౌంట్ ని అందిస్తున్నాము. మా ప్రత్యేకమైన జ్యువెలరీ పీసెస్ నిపుణులైన కళాకారులచే గొప్ప పనితనంతో తయారు చేయబడ్డాయి మరియు మీ సంవత్సరాంతం పండగ సంబరాలకు మెరుపుని చేరుస్తాయి. పునః ప్రారంభోత్సవం పై మాట్లాడుతూ, జాయ్ అలూక్కాస్, ఛైర్మన్, జోయాలుక్కాస్ గ్రూప్, ఇలా అన్నారు, “ నిజామాబాద్ లో మా పోషకులు నుండి మేము ఎంతో ప్రేమని అందుకున్నాము మరియు ఇప్పుడు తమ షాపింగ్ అనుభవాన్ని మరియు సౌకర్యాన్ని పెంచే సమయం ఆసన్నమైందని మేము భావించాము. సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో, అభివృద్ధి చేయబడిన ఇంటీరియర్లు మరియు అందమైన వాతావరణం, విస్తృతమైన కలక్షన్స్ శ్రేణి మరియుగొప్ప సేవలతో మా కస్టమర్లకు సాటిలేని అనుభవాన్ని ఇవ్వడానికి మేము ఉత్సాహంగా ఉన్నాము. జ్యువెలరీ షాపింగ్ లో ఉత్తమమైన అనుభవం కోసం మమ్మల్ని సందర్శించవలసిందిగా నేను నిజామాబాద్ లో ప్రతి ఒక్కర్నీ ఆహ్వానిస్తున్నాను. జోయాలుక్కాస్ జ్యువెలరీ ప్రపంచంలోనే అతి పెద్ద మరియ వేగంగా వృద్ధి చెందుతున్న రీటైల్ జ్యువెలరీ షోరూంలలో ఒకటి. జోయాలుక్కాస్ కి దక్షిణ భారతదేశంలో శక్తివంతమైన ఉనికి ఉంది మరియు అన్ని జ్యువెలరీ షోరూంలలో స్థిరమైన మరియు ప్రపంచ స్థాయికి చెందిన షాపింగ్ అనుభవాన్ని ఇవ్వడానికి 5 రాష్ట్రాలలో వివిధ షోరూంల నవీకరణ మరియు అభివృద్ధిని ప్రోత్సహిస్తోంది.

## కావలి కి కరెక్ట్ కమిషనర్ శివా రెడ్డి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దామా



కావలి జనవరి 13 ప్రజాపాలన ప్రతినిధి: కావలి మునిసిపాలిటీలో కార్మికు లకు అండగా ఉంటూ మునిసిపాలిటీని అభివృద్ధి దిశగా పయ నింప చేస్తున్న కమిషనర్ శివా రెడ్డి పనితీరు అభినందనీయమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దామా అంకయ్య పేర్కొన్నారు. కావలి లో ఇలా కష్టపడే సమర్థుడైన కమిషనర్ ని చూడలేదని కితాబిచ్చారు.బుధవారం రాత్రి కావలి ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో మునిసిపల్ కమిషనర్ శివారెడ్డి అధ్యక్షతన మునిసిపల్ కార్మికులకు జీతాలు పెంచుతూ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు జీతాలు పెంచుతూ సమావేశం ఏర్పాటు చేయడం పట్ల వేదికపై ఉన్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆర్డీవో వికె శీనానాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్ ముందు తీసుకున్న కార్మికులకు తగిన విధంగా న్యాయం చెయ్యాలని, ఆఫీస్ లో పనిచేసే ఉద్యోగులకు కూడా హెల్త్ అలవెన్స్ లు కల్పించాలని కోరారు. గతంలో ఉన్న కమిషనర్ ల కంటే ప్రస్తుత కమిషనర్ శివారెడ్డి అద్భుతంగా పనిచేస్తున్నారని తెలిపారు. కార్మికులకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో ఎలాంటి మాటలు కార్మిక నాయకులు మాట్లాడి ఉన్నా వాటిని తప్పుగా అర్థం చేసుకోవద్దని, కమిషనర్ ఎలా పనిచేస్తున్నాడో చూస్తున్నామని, కార్మిక సంఘాల తరపున వారికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. జీతం రూ. 12,000, హెల్త్ అలవెన్స్ 6000 రెంటిని కలిపి రూ. 18,000 అందించాలని, ఆ విధంగా కార్మికులకు అందేలా శాసనసభలో, శాసనమండలి లో ఆమోదించేలా ఎమ్మెల్యే కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పెంచలయ్య, స్థానిక నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ, శివ కుమార్ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర 17వ మహాసభలు జయప్రదం చేయండి: సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ.



చిలకలూరిపేట:(ప్రజాపాలన)ఈ నెల 29 ,30 ,31 తేదీలలో గుంటూరు నగరంలో జరుగుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర 17వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ నాగభైరు రామసుబ్బయమ్మ అన్నారు. మున్సిపల్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల గోడ పత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ మహాసభలకి ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమర్జిత్ కౌర్, రాష్ట్ర కార్యదర్శి జి ఓబులేసుతో పాటు కేంద్ర ,రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులమీద దాడి చేస్తున్న ఈ తరుణంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటాయని అన్నారు. కేంద్రములో అధికారంలోఉన్న బీజేపీ ప్రభుత్వం 42 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోడ్ లుగా చేసి కార్మికుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని అన్నారు. విద్యార్థుల బలిదానం తో సాధించుకున్నటువంటి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం కారుచౌకగా కార్పొరేట్లకు అమ్ముతున్నదని దీన్ని కార్మిక లోకం తో పాటు సాధారణ ప్రజానీకం కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కూడా కార్మికుల, ఉద్యోగుల హక్కుల ను కాలరాస్తుందని మండిపడ్డారు ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 29 నుంచి గుంటూరు నగరంలో జరుగుతున్న ఏ ఐ టి యు సి 17 వ రాష్ట్ర మహాసభలలో కార్యాచరణ రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు కొమరగిరి చెంచయ్య, కార్యదర్శి యోగియ, జయరావు, ఆనంద, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ్వల కమ్యూనిటీ ఆధ్వర్యంలో యువతకు ప్రశంసా పత్రం అందజేత



చిలకలూరిపేట:( ప్రజా పాలన) ప్రజ్వల కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ వివేకానంద జయంతి సందర్భంగా, జాతీయ యువజన దినోత్సవ వేడుకలలో భాగంగా రెడ్ క్రాస్ భవనం నందు యువజనోత్సవం వేడుకలు నిర్వహించారు. జనవరి 12 నుండి 19 వరకు వారాంతపు యువజనోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయి . అందులో భాగంగా గురువారం జరిగిన కార్యక్రమంలో యువత కూచిపూడి నృత్య ప్రదర్శన, కర్రసాము ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాకారులకు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. సైకాలజిస్ట్ షర్మిల యువతనుద్దేశించి మాట్లాడుతూ చిన్న సమస్యలకే కృంగిపోకుండా మీలోవున్న శక్తీ సామర్థ్యాలపై అవగాహనా కలిగి ప్రతి అవాంతరాన్ని ఎదుర్కొనేవిధంగా యువత ఆలోచనలు ఉండాలని ,యువత తలుచుకుంటే ఎన్నో గొప్ప కార్యాలు సృష్టించగలరని తెలియజేశారు. కార్యక్రమం లో బల్దేవ్ మార్షల్ ఆర్ట్స్ కే సత్య శ్రీకాంత్ విద్యార్థులు కర్రసాము విన్యాసాలతో ప్రదర్శన , రుద్రా కళాక్షేత్రం మాచిరాజు రాజేష్ గారి శిష్య బృందం కూచిపూడి నృత్యప్రదర్శను చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కే గోపి శాంతి భూషణ గోపి(దిశా వన్ స్టాప్ అడ్మినిస్ట్రేటర్) , బి షర్మిల (సైకాలజిస్ట్) ,నాగసాయి మాస్టర్ (రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సత్తెనపల్లి ), రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేడూరి భాస్కరరావు, రెడ్ క్రాస్ గుంటూరు జిల్లా శాఖ మేనేజర్ పి నరసింహారావు, బ్లడ్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ తెల్ల కిరణ్ కుమార్, పెరుమాళ్ళ గౌరి శిరీష(పి.సి.డి.యస్ అధ్యక్షురాలు), సుబ్బుఆర్వీ (రచయిత, ఉద్యమకారులు), చేగు వెంకట నరేష్, జి రవి భగత్ సింగారి ట్యూషన్ సెంటర్ విద్యార్థులు, రెడ్ క్రాస్ వాలంటీర్స్ మరియు ప్రజ్వల కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. యువజనోత్సవం సందర్భంగా నిస్వార్థ సేవలో ముందుకెళ్తున్న తాహిర్ జమీర్ ను సత్కరించటం జరిగింది.

## కావలి ఏఎంసి ఛైర్మన్ సుకుమార్‌రెడ్డికి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు



కావలి జనవరి 13 ప్రజాపాలన ప్రతినిధి :కావలి పట్టణ ఏఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్ఆర్‌సిపి 12వ వార్డు ఇన్‌చార్జ్, ఆలిండియా వెల్ఫేర్ ఎస్‌సి ఎస్‌టి రాష్ట్ర ఉపాధ్యక్షులు దావులూరి శ్యామ్‌సన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పట్టణ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలను తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు ఈ సంవత్సరం సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరారు. కోవిడ్ 19 దృష్టిలో పెట్టుకొని ప్రజలందరు భౌతికదూరం పాటించాలని, శానిట్కైజర్‌ను వాడాలని, జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## జడ్పీ క్రీడామైదానంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు



కావలి, జనవరి 13, ప్రజాపాలన ప్రతినిధి :కావలి పట్టణంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా కావలి 2 టౌన్ సిఐ మల్లికార్జున రావు, కావలి రూరల్ సీఐ ఖాజావలి, మరియు 7వ వార్డు ఇంచార్జీ ఏ సురేష్, టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ను కానిస్టేబుల్స్ కృష్ణ,శివ, సాధిక్,మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.

## భక్తులతో కిటకిటలాడిన విష్ణాలయం



కావలి జనవరి 13 ప్రజాపాలన ప్రతినిధి : ముక్కోటి ఏకాదశి పర్వ దినం సందర్భంగా విష్ణాలయంలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కమీషనర్ శివారెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా రూరల్ అధ్యక్షుడు డాక్టర్ మనోహర్ బాబు, సీనియర్ పాత్రికేయులు జయప్రతాప్ రెడ్డి, ప్రాస అన్న దాత మణీ లతో ఆలయం ధర్మకర్త కసవరాజు మురళి లు స్వామి వారి దర్శనం చేసుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి,భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

## దత్తసాయి పీఠం లో వైకుంఠ ఏకాదశిన పూజలు,పేదలకు అన్నదాన కార్యక్రమం



చిలకలూరిపేట:(ప్రజాపాలన)పట్టణములో ని సుబ్బయ్యతోట లో శ్రీ దత్తసాయి అన్నదాన సమాజము, జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యములో వేంచేసియున్న శ్రీ దత్తసాయి సన్నిధి లో గురువారం వైకుంఠ ఏకాదశి సందర్భముగా శ్రీ దత్తకు ప్రత్యేక పూజలు జరిగినాయి, వేదమంత్రాలతో అభిషేకం,సహస్ర నామ పూజలు జరిగినాయి,అనంతరం గురువారం సందర్భముగా 108 పేదలకు ఊర సుబ్బారామయ్య కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం జరిగింది. అలంకరణ,అర్చన,,వస్త్రాలు,దాతలుగా అడ్డగాళ్ల ఈశ్వరకుమార్ ఆర్థిక సహకారం తో జరిగినది, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి,పట్టణ ప్రముఖులు మానేపల్లి సుధాకర్,ఊర సుబ్బారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి

**యువ భారత్ చైర్మన్ - వైద్య ప్రవీణ్ కుమార్**





స్వామివివేకానంద జన్మదిన సందర్భంగా దేశ యువజనోత్సవం ను పురస్కరించుకొని యువ భారత్ చైర్మన్ మరియు సభ్యులు స్వామివివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం మరియు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్బంగా వైద్య ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి యువత వివేకానందూడిని ఆదర్శంగా తీసుకోని తన ఆశయాలను కొనసాగించాలని యువత కు పిలునించారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు యువత పెద్ద పీఠ వేయాలని అన్నారు. కేంద్రం రాష్ట్రమ్ లో యువతకు ప్రత్యేక శాఖ ను ఏర్పాటు చేయాలనీ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దేశంలో యువత అనేక సమస్యలు ఎదురుకుంటున్నారు. ఉద్యోగ , రాజ్యకీయ, వ్యాపార రంగాలలో అవకాశలు ఇవ్వాలని అన్నారు. యువత కు ప్రతి సంవత్సరం ప్రత్యేక బడ్జెట్ కేటాయిణించాలని డిమాండ్ జేశారు. లి కవితల ద్వారా ప్రేరణ కలిపించిన గొప్ప కవి తెలంగాణా కవిత మహాదు అలిశెట్టి ప్రభాకర్ జన్మదిన%శీ.ఒ%వర్ధంతి సందర్బంగా తన ను స్మరించుకొని నివాళులు అర్పించడం జరిగింది. ప్రజా నాయకుడు కాంగ్రెస్ తెలంగాణా యోధుడు శ్రీ పీజేర్ గారి జయంతిని కూడా పురస్కరించుకొని పీజేర్ ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసుకొని, తనను స్మరించుకొని నివాళులు అర్పించడం జరిగింది. యువత ప్రతి రంగాలలో వున్నా మహనీయులను స్ఫూర్తి గా తీసుకోని విజేతలుగా నిలువాలి పిలునిచ్చారు. ఈ కార్యక్రమం లో పటాస్ శ్రీకాంత్, సాయి యాదవ్ , బన్నీ ,కదిరి, మధు తదితరులు పాల్గొన్నారు.

## గుండి బ్రిడ్జిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



కాగజ్ నగర్ జనవరి12, ప్రజా పాలన ప్రతినిధి : కుంరంభీం జిల్లా ఆసిఫాబాద్ మండలంలోని గుండి వంతెన(బ్రిడ్జి)ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. మద్యంతరం గా వంతెన నిలిచిపోయి ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.వర్షాల కారణంగా తాత్కా లికంగా ఏర్పాటు చేసుకున్న వంతెన కూడా తెగిపోవడంతో ప్రజల సౌకర్యాల కోసం వెంటనే పూర్తి చేయాలని కోరారు.కలెక్టర్ వెంట డి.ఈ.కృష్ణ,ఏ.ఈ.రామ్ కిరణ్,గుండి ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

**పేకాట,కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు**

**పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం ఎస్సై మేడా ప్రసాద్....**




ఎర్రుపాలెం డిసెంబర్ 13 ప్రజా పాలన ప్రతినిధి:ఎర్రుపాలెం పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలందరికీ ముందుగా సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు.ఈ సంక్రాంతి పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణం లో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటు న్నాము. పేకా ట, కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. కావున ఎర్రుపాలెం మండల ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని కోరుచున్నాము. మేడా ప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎర్రుపాలెం.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి



ఇబ్రహీంపట్నం, జనవరి13( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని గోదూర్, తిమ్మాపూర్, ఎర్దండి, ఇబ్రహీంపట్నం, వర్షకొండ కోమటి కొండాపూర్, డబ్బా, గ్రామాల్లో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర ఆలయాల్లో వైకుంఠ ద్వారంలో తెల్లవారుజాము సుమారు నాలుగు గంటల నుండి భక్తులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరింగంటి దివాకర్ చార్యులు, మధుర అన్వేష్, చార్యులు లక్ష్మణాచార్యులు, రామాచార్యులు ,అయ్యప్ప స్వాములు మరియు గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి 13 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు యువకులు మత్తుపానీయాలు వీడి క్రీడలు వైపు మొగ్గు చూపాలి అంటూ ఆయన తెలిపారు. ఎమ్మెన్నార్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వినోద మూర్తి,నోముల%ఒ%లింగం పల్లి ఎంపిటిసి జయ నందం,ఐలయ్య, లక్ష్మణ్ జి, మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజ్, యాదగిరి, శివ గౌడ్, నవీన్, శ్రీను,లింగం మరియు లింగం పల్లి గ్రామ క్రికెట్ క్రీడాకారులు,గ్రామ పెద్దలు, ఎమ్మెన్నార్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాగేశ్వరరావు కుటుంబానికి టిడిపి ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం పరామర్శ



మధిర జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధిమధిర నియోజకవర్గం ముదిగొండ మండలం చిర్రుమర్రి గ్రామ వాస్తవ్యులు టిడిపి సీనియర్ నాయకులు స్వర్గీయ శ్రీ కొడాలి నాగేశ్వరరావు నేటి సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని వారిచిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ముదిగొండ మండల టిడిపీ అధ్యక్షులు కనపర్తి వీరయ్య చిర్రుమర్రి గ్రామశాఖ టిడిపి అధ్యక్షులు మండేపూడి నరసింహారావు సొసైటీ డైరెక్టర్ శంకర్ రావు గోపి సమాదానం శ్రీనివాసరావు తదితరులు నావేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు అని పార్టీకి ఎదురొచ్చిన ఒదు దొడుకులు తాత్మలికమే అని వాటిని అధికమించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఈ సందర్భంలో రామనాథం మాట్లాడుతూ అన్నారు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేసిన తెలుగుదేశం బృందం సంతాపాన్ని ప్రకటించినది.

## మండల కాంగ్రెస్ నాయకులు చింతమాల మృతి పట్ల శ్రద్ధాంజలి



మధిర జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధిమండలం నిదాన పురం గ్రామంనిన్నరాత్రి 8 గంటల సమయంలో మధిరమార్కెట్ మాజీ డైరెక్టర్ . కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిదానపురం గ్రామవాసి లిచింతమాల శ్రీనివాసరావు చనిపోయారని తెలియజేయుటకు చింతిస్తున్నాములి చింతమాల శ్రీను అంత్యక్రియలు వారి స్వగ్రామం నందు అనగా గురువారం జరుగును. చింత మాల శ్రీను చనిపోవడం కాంగ్రెస్ పార్టీ కి తీరనిలోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చావా వేణు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా మాజీ సొసైటీ చైర్మన్ రంగా అప్పారావు మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు మాజీ మార్కెట్ చైర్మన్ తూమాటి నర్సిరెడ్డి మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దా రా బాలరాజు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవి కుమార్ సేవాదళ్ మండల అధ్యక్షులు ఆదూరు శ్రీనివాస్ మండల బిసి సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్ రెడ్డి %హ్% సెల్ అధ్యక్షులు తేజావత్ బాలునాయక్ మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు బొమ్మకంటి హరిబాబు పారుపల్లి విజయ్ కుమార్ పులి బండ్ల చిట్టిబాబు ఎస్ కె జాంగిర్ కోరం పల్లి చంటి ఎస్ కే బాజీ సూర్యదేవర కోటేశ్వర రావు బోడేపూడి గోపీనాథ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిర్యాల శేషగిరిరావు తదితరులు సంతాపం తెలియజేసినారు.

## స్వామి అయ్యప్ప దేవాలయంలో నేడు సాయంత్రం మకరజ్యోతి దర్శనం

న ౨



మధిరజనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో నడకదారిలో వేచి ఉ స్వామి అయ్యప్ప దేవాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా అనేక ఉత్సవ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ చలవాది శ్రీనివాస్ ధర్మారావు పండగ సందర్భంగా కార్యక్రమాలు కార్యక్రమాలు వివరాలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి అయ్యప్ప దేవాలయాల్లో లో శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం ,మధిర నందు తెలుగు సంప్రదాయం ప్రకారం నేడు అనగా 14 జనవరి శుక్రవారం భోగి పర్వదిన సందర్భంగా ఉదయం 5:30 కు భోగిమంటలు, హరిదాసు కీర్తనలు, నిత్య గణపతి హోమము, శ్రీ స్వామి అయ్యప్ప వారికి ప్రత్యేక అభిషేకము నిర్వహించబడుచున్నది.సాయంత్రం ఆరు గంటల ముప్పై నిమిషములకు శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం నకు ఆభరణములతో చేరుట తదుపరి జ్యోతి దర్శనము, ఆభరణములతో స్వామి దర్శనం . ఈ విశేషమైన పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు. ,శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం . భక్తులు మాలధారులు అందరూ వచ్చి స్వామి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆలయ కమిటీ వారు తెలిపారు స్వామి శరణం అయ్యప్ప శరణం

## కేంద్రంపై మండిపడ్డ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి తేది 13 ప్రజాపాలన ప్రతినిధి :గురువారము రోజున ఇబ్రహీంపట్నం క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నలపై కక్షసాగింపు చర్యలకు దిగుతున్న కేంద్రం ప్రభుత్వం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు ఎరువుల ధరలు భారీగా పెంచడం కక్షసాదింపే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేసిన రైతులోకంపై కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు దిగుతున్నదని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు . అన్నదాతలపై కక్షగట్టిన బిజెపి ప్రభుత్వం ఎరువుల ధరలను భారీగా పెంచిందని దుయ్యబట్టారు . కేంద్రం తీసుకువచ్చిన వ్యవసాయనల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదిపాటు రైతులు పోరాడరన్ని బిజెపి జీర్ణ%శీ%చుకోలేకపోతున్నదని అన్నారు . రైతులపై ఉగ్ర వాద ముద్ర వేయడానికి చేసిన ప్రయత్నాలు బేడిసికొట్టడంతో నల్లచట్టాలను తప్పక రద్దుచేయాల్సిన పరిస్థితి కేంద్రానికి దాపురించింద ని చెప్పారు . మూడు నల్లచట్టాలను రద్దుచేసుకున్న బిజెపి రైతులపై దొడ్డిదారిన నిలువు గోపిడీకి దిగిందని ధ్వజమెత్తారు . ఎరువుల ధరలను డబుల్ చేయడమే కాకుండా బావులు , బోర్ల వద్ద మోటార్లకు మీటర్లు , పెట్టమని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలను వేదిస్తున్నదని చెప్పారు . కేంద్రం -లోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగం తిరోగమన దిశలో పోయే ప్రమాదమువ్వదని ఆయన ఆందోతన వ్యక్తం చేశారు . రైతులను వారిపొలాల్లోనే కూతలుగా మార్చి బిజెపి అనుబంధ కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్రలు జరుగుతున్నాయని , దీనిని గమనించి రైతాంగం మరో నవదీయ పోరాటానికి సమాయత్తం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నంమార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ( సత్తు వెంకట రమణ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు .

## శ్రీవారి సేవలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్



జగిత్యాల, జనవరి 13 ( ప్రజాపాలన ప్రతినిధి): ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని తిరుమల శ్రీవారి సన్నిధిలో జగిత్యాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి వేద పండితులు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## బీరుపూరులో ఘనంగా రైతుబంధు విజయోత్సవ సంబరాలు...




బీరుపూర్, జనవరి 13 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో రైతుబంధు సాంబరాలు ఘనంగా నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పెట్టుబడి ఆర్థిక సహాయం జనవరి 10 వరకు రైతన్నల ఖాతాలో 50 వేల కోట్ల రూపాయలకు చేరడంతో గ్రామంలో విజయోత్సవాల సంబరాలు జరుపుకున్నారు. రైతులకు రైతుభిమా తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పరమేష్ ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు బీరుపూర్ టెంపుల్ చైర్మన్ నెరేళ్ల సుమన్ గౌడ్ గ్రామ ఉప సర్పంచ్ చిర్నేని హరీష్ తెరాస అధ్యక్షుడు పూదూరి సుధాకర్ కృష్ణారావు రైతులు గ్రామస్తులు తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి మొక్కలు...



బీరుపూర్, జనవరి 13 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కేంద్రంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో ఘనంగా వైకుంఠ వైష్ణవ దేవాలయలలో ఏకాదశి ని పురస్కరించుకొని భక్తులు ఉత్తర ద్వారం గుండ శ్రీమన్నారాయణుని దర్శనం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ లక్ష్మీనరసింహా స్వామీ దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసకోవడానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ ఆలయ చైర్మన్ నెరేళ్ల సుమన్ గౌడ్ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పరమేష్ ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు ఆలయ అధికారి రాజయ్య దేవాలయ ధర్మకర్తలు అర్చకులు సంతోష్ మధు సంతోష్ ప్రత్యేక పూజలు చేశారు.

## అవెన్యూ మొక్కలను కంటికి రెప్పలా కాపాడాలి

**మేకవనంపల్లి సర్పంచ్ పట్లోళ్ళ శశిధర్ రెడ్డి**




వికారాబాద్ బ్యూరో 13 జనవరి ప్రజా పాలన : రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను కంటికి రెప్పలా కాపాడాలని మేక వనం పల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ల శశిధర్ రెడ్డి గ్రామ సిబ్బందికి సూచించారు గురువారం మోమిన్పేట్ మండల పరిధిలోని మేక వనం పల్లి గ్రామంలో అవెన్యూ మొక్కలకు నీరు పట్టే దృశ్యాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క పసిపాపల్లా పెంచి పోషించాలని హితవు పలికారు. ప్రతి మొక్కకు సాసర్ పిట్ ఏర్పాటుచేసి నీళ్లు పట్టాలని పేర్కొన్నారు. గొర్రెలు మేకలు తినకుండా సంరక్షణ పద్ధతులు పాటించాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి, గ్రామ కారోబార్ కుమ్మరి శ్రీనివాస్, డ్రైవర్ శేఖర్ ముదిరాజ్, గ్రామ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 13 జనవరి ప్రజా పాలన : పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐసీడీఎస్ వారు పిల్లలని దత్తత తీసుకునే పద్ధతుల పైన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలను చట్ట పరంగా దత్తత తీసుకోవడానికి వెసులుబాటు వివరాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో తిరుగుతూ పరిశీలించారు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆస్పత్రిలో సీసీ కెమెరాలు మరియు బయోమెట్రిక్ అటెండెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి లికెసిఆర్లి కిట్ మరియు ఇతర బెనిఫిట్స్ త్వరగా వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.వైద్యులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి, మంచి సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి విశిష్టత ఏమిటి ?

వికారాబాద్ బ్యూరో 13 జనవరి ప్రజా పాలన : మార్గశిర మాసం శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశిని సర్వేకాదశి/ వైకుంఠ ఏకాదశి/ ముక్కోటి ఏకాదశి అంటారు. ఈసారి గురువారం (జనవరి 13) ఏకాదశి వచ్చింది. ఆ రోజంతా ఉ ంటుంది. అశ్వనీ నక్షత్రమని పంచాంగకర్త చిలకమర్తి ప్రభాకర చక్రవర్తి శర్మ తెలిపారు. పుణ్యతిథి కావడం వల్ల దీన్ని మోక్షద ఏకాదశిగా పిలుస్తారు. ఇది సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించడానికి ముందు వచ్చే ఏకాదశి. చింతామణి వలే సమస్త కోర్కెలు తీర్చే, పాపాలను హరించి మోక్షాన్ని ప్రసాదించే రోజు కావడంతో దీన్ని మోక్షద ఏకాదశి అని కూడా అంటారు. మహా విష్ణువు గరుడ వాహనుడై మూడు కోట్ల మంది (ముక్కోటి) దేవతలతో కలిసి భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శనమిస్తారు గనక దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చినట్టు అష్టాదశ పురాణాలు పేర్కొంటున్నాయి.

ఆ రోజు ఏం చేయాలి?

వైకుంఠ ఏకాదశి రోజున ప్రతిఒక్కరూ బ్రాహ్మి ముహూర్తంలో లేచి స్నానాదులు పూర్తిచేసుకోవాలి. భక్తిశ్రద్ధలతో వైష్ణవ ఆలయాలు దర్శించాలి. ముఖ్యంగా మహా విష్ణువును ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుంటే ఆయన అనుగ్రహంతో పాటు శుభాలు కలుగుతాయి. ఈరోజు విష్ణు సహస్రనామ పారాయణం చేయడం వల్ల సమస్త పాపాలు తొలగి భగవంతుడి అనుగ్రహం కలుగుతుంది. ఈరోజు ఉపవాసం ఉండి ఎవరైతే మహా విష్ణువును ఆరాధిస్తారో.. ఉత్తరద్వార దర్శనం చేసుకొని విష్ణు సహస్రనామ పారాయణం చేస్తారో వారికి దైవ అనుగ్రహం కలిగి మోక్షానికి మార్గం ఏర్పడుతుంది.

లి మార్గశిర శుక్లపక్ష ఏకాదశి రోజున ఉపవాసం ఆచరించి దామోదర సహిత తులసీ మాతను కల్పోక్త ప్రకారంగా పూజించాలి. ఏకాదశి అంతరార్థం ఏమిటంటే.. ఏకాదశి అనగా 11. ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, మనసు కలిపి మొత్తం 11 అని. వీటిపై నియంత్రణ కలిగి ఉండి వ్రతదీక్ష కొనసాగించడమే ఏకాదశి అంతరార్థం. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయం, శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి.



వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, డాక్టర్ సబితా ఆనంద్, మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, వికారాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారెగూడెం కమాల్ రెడ్డి దంపతులు భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు.

## కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు రెండు లక్షల బీమా

### ధరూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్ల రఘువీరా రెడ్డి



వికారాబాద్ బ్యూరో 13 జనవరి ప్రజా పాలన : కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రెండు లక్షల బీమా వర్తించుటకు వయసు పరిమితి లేదని ధారూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ల రఘువీరా రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి నాగసముందర్ గ్రామంలో బూత్ నెంబర్-194లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజలకు ప్రయోజనం కలిగించే కార్యక్రమం అని ఏదైనా ప్రమాదం జరిగితే వారికి ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని అన్నారు.కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ప్రక్రియ అనేది ప్రజలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న కార్యక్రమమని దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు.జిల్లాలోనే ధారూర్ మండలాన్ని సభ్యత్వ నమోదు ప్రక్రియలో అగ్రగామిగా ఉంచడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు చేవెళ్ల పార్లమెంట్ సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ధారూర్ మండలంలో బలంగా ఉందని ఇక్కడ 10 వేలకుపైగా సభ్యత్వాలు చేసి మీ సత్తా చాటాలని ఆయన అన్నారు.10 వేలకుపైగా సభ్యత్వాలు నమోదు చేస్తే రాహుల్ గాంధీని కలిసే అవకాశాన్ని మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ మండల బాధ్యులను కలిసే అవకాశాన్ని కల్పిస్తారని ఆయన తెలిపారు.జనవరి 26తో గడువు ముగియనుంది కావున మరింత వేగం పెంచాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం

మధిర జనవరి 12 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగామాట్లాడుతూరైతుల పిల్లలు విద్యార్థులు కాదా.వారివి రైతు కుటుంబాలు కావారైతు బంధు అనేది వ్యవసాయ అనుబంధం దాని మీద విద్యార్థులకు ఉన్న అవగాహన కూడా మీకు లేదురైతు బంధు తో గ్రామాల్లో రైతు కుటుంబాలు సంతోషంగా వేడుకలు చేసుకుంటున్నారు8 విడతల్లో రూ.50 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాల్లో జమ అవుతున్న సందర్భంగా జరిగే సంబరాల పై విమర్శలు రైతలను అవమానించడమేమీరు కూడా రైతు బంధు సంబరాల్లో పాల్గొనండి.. కనీస అవగాహన వస్తుంది%ఖ%75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో రైతు గురించి ఏనాడు ఆలోచన చేయని కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రైతాంగానికి పెద్దపీట వేసి వారికి పెట్టుబడి సహాయం అందిస్తూ మరో పక్క రైతు బీమా అలానే ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే రైతు బంధు సంబురాలు మీద ఆరోపణలు, విమర్శలు చేయడం మధిర కాంగ్రెస్ పార్టీ నాయకుల అవివేకమే అని %ు=ా% మధిర టౌన్ %ఽ% మండల కమిటీ నాయకులు తీవ్రంగా ఖండించారు...8 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.50 వేల కోట్ల రూపాయలు పెట్టుబడి సహాయం గా అందించిన సందర్భంగా జరుగుతున్న రైతు బంధు సంబురాలు పై విమర్శలు అంటే రైతలను అవమానించడమే అని వారు పేర్కొన్నారు... రైతు బంధు అనేది వ్యవసాయ అనుబంధం అని గ్రామ ప్రాంతాల్లో రైతు కుటుంబాల పిల్లలు ఎక్కువగా ఉంటారు వారికి వ్యవసాయ రంగం పై అవగాహన పెంచేందుకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వ్యాచరచన , చిత్రలేఖన కార్యక్రమాల్లో వాళ్ళను భాగస్వాములను చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం వారి ఉనికిని కాపాడుకునేందుకు అనవసర ఆరోపణలు చేస్తూ కాలం గడుపుకుంటున్నారని తెలిపారు...మండలం లో రైతు బంధు డబ్బులు ఎక్కువ గా తీసుకునే మీరే రైతు బంధు ఎవరి కోసమో చెప్పాలని డిమాండ్ చేశారు అది %ు=ా% నాయకులకు కాదని రాష్ట్ర రైతులు అందరి ఖాతాల్లో రైతు బంధు డబ్బులు పడుతున్నాయని తెలిపారు... రైతు బంధు డబ్బులు తీసుకుంటూనే రైతు బంధు పై విమర్శలు చేయడం సిగ్గుమాలిన పని అని అన్నారు.. రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అందించే సంక్షేమ పథకాల తో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని...ప్రతి గ్రామంలో జరిగే రైతు బంధు సంబురాలు తో సంక్రాంతి ముందే వచ్చినట్లుగా గ్రామాల్లో పరిస్థితులు ఉన్నాయని గుర్తు చేశారు...ఈ కార్యక్రమంలో %ు=ా% మండల %ఽ% టౌన్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, రైతు బంధు మండల కన్వీనర్ చావా వేణు, జిల్లా నాయకులు మొండితోక జయాకర్, మొండెం వెంకయ్య, కొఠారి రాఘవరావు, కూన నరేందర్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ ఇక్బాల్, ఆళ్ల నాగబాబు, యూత్ అధ్యక్షులు బాహాటం శ్రీనివాస్ రాజు, అబ్బూరి రామన్, గద్దల రాజా తదితరులు ఉన్నారు.

## రైతాంగం నడ్డివిరిచే దిశగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు

మధిర జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి :మధిర టిఆర్ఎస్ కార్యాలయంలో లో కేంద్ర ప్రభుత్వం రైతులు వ్యతిరేకంగా విధానాలను తీవ్రంగా వ్యతిరేకించిన టిఆర్ఎస్ మధిర మండలం పట్టణం కమిటీదేశ వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే దిశగా, రైతాంగం నడ్డి విరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఎరువుల ధరలు పెంపు నిర్ణయాన్ని మధిర మండల %ఽ% టౌన్ %ు=ా% పార్టీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు..గురువారం నాడు మధిర %ు=ా% పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని 2022 కల్లా రెట్టింపు చేస్తామని గొప్పలు చెప్పిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు విపరీతంగా పెంచి రైతాంగం పై భారం మోపరని వారు మండిపడ్డారు.. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని.వారికి వ్యవసాయ ఖర్చులను రెట్టింపు చేస్తున్నారని ఇలాంటి చర్యలు రైతాంగం సంక్షేమాన్ని దెబ్బ తీస్తాయని వారు ధ్వజమెత్తారు.. వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత రావడం అలానే కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు ఉండడం వల్ల వాటిని వెనుకకు తీసుకున్నారని గుర్తు చేశారు... వ్యవసాయ మోటార్లు కు కరెంట్ మీటర్లు బిగించి బిల్లులు వసూళ్లు చేయడం..%చీ=జు+జు% ని వ్యవసాయానికి అనుసంధానం చేయమంటే చేయకుండా కాలయాపన చేయడం ,విపరీతంగా ఎరువుల ధరలు పెంచడం, రైతుల ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయకుండా కేంద్రం దుర్మార్గపు చర్యలకు పాల్పడడం వెనుక రైతులను దెబ్బతీసే కుట్ర దాగి ఉందన్నారు...గ్రామీణ వ్యవసాయ రంగాన్ని, అనుబంధ వృత్తుల ను నిర్వీర్యం చేసి గ్రామీణ ఆర్థిక రంగాన్ని చిన్నాభిన్నం చేసి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని కుట్రలు పన్నుతున్న బీజేపీ పార్టీని వచ్చే ఎన్నికల్లో రైతులు, ప్రజలు ఇంటికి సాగనంపుతారన్నారు...ఈ సమావేశంలో మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, టౌన్ పార్టీ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు అప్పారావు, ఇక్బల్, నాయకులు మెడికొండ కిరణ్, జెవి రెడ్డి, గద్దల రాజా, టి. కృష్ణసూరి తదితరులు ఉన్నారు.

## పలు దేవాలయాల్లోఉత్తరద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు పలువురు ప్రముఖులు



మధిర జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి : మధిర పట్టణ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఏకాదశి సందర్భంగా స్వామి వారి ఉత్తరద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మరియు నిర్వాహకులు ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ మురళి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తర ద్వార దర్శనానికి విచ్చేయు భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాట్లు చేసినట్లు వారు తెలియజేశారు దాతల సహకారంతో ప్రసాదం అదేవిధంగా లైటింగ్ అన్ని సౌకర్యాలు మెరుగుపరుస్తూ భక్తుల సహకారంతో ఉత్తర ద్వార దర్శనం చేసినట్లు వారు తెలిపారు అనంతరం భక్తులు ఈ కార్యక్రమం భద్రాద్రి రాముల వారి దర్శనం చేసుకున్న ఆనందంగా. భక్తులు కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారుఅనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మండలం పరిధిలో దెందుకూరు గ్రామంలో దెందుకూరూ శ్రీ కోదండరామస్వామి



వారి దేవాలయం లో ముక్కోటిఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తరద్వార దర్శనం , అభిషేకం , ముక్కోటి ఏకాదశి పర్వదినాన మధిర రామాలయంలో వైకుంఠ ద్వార దర్శనం ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు దంపతులు ఆలయం కమిటీ వంటి వారు తీర్థప్రసాదాలు అందించారు మధిర లో అత్యంత వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు అనంతరం పట్టణంలోశ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం వర్తక సంఘం మధిర లో ఈ రోజు ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు శ్రీ మాన్ కపిలవాయి జగన్మోహన్ రావు దంపతులు మరియు రాజు, కృష్ణ దంపతులు ఈరోజు ఉదయం ఏడు గంటల కె స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని అత్యంత వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు జరిపించారు ఈ కార్యక్రమంలో వర్తక సంఘ దేవాలయ అధ్యక్షుడు వేముల తిరుపతిరావు, సామీ సతీష్ మరియు కమిటీ బృందం తదితరులు అదేవిధంగా పట్టణంలో గురువారం కావటంతో సాయిబాబా దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో సాయి కృపకు పాత్రులయ్యారు బంజారా కాలనీలో పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుంచి ఉత్తర ద్వారా దర్శనమిచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు నుంచి స్వామి కృపకు పాత్రులు అయ్యారని అర్చకులు తెలిపారు మధిర మండల పరిధిలో నియోజకవర్గ పరిధిలో దేవాలయాల్ని ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం నుంచే భక్తులు దేవాలయాలకు వెళ్లి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామి కృపకు పాత్రులయ్యారు.

## హంగు ఆర్భాటం లేని ఎల్ ఎం ట్రస్ట్ చైర్మన్ స్నేహలత



వెల్గటూర్, జనవరి 13 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి ఎల్ ఎమ్ ట్రస్టు చైర్పర్సన్ స్నేహలత మామూలు మహిళ లాగా కూరగాయలను గురువారం రోజు ధర్మపురి మార్కెట్లో కొంటూ కనిపించారు. కూరగాయలు అమ్మే వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి కష్టసుఖాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. భర్తకు తగిన భార్య లాగా మంత్రి పదవి ఉన్నా లేకపోయినా రాజకీయంలో ఈశ్వర్ ఎంతో సాదాసీదాగా ఉంటారో సతీమణి స్నేహలత కూడా అంతే సింపుల్ గా కూరగాయలు కొనడం నిదర్శనమని కూరగాయలు అమ్మే వారు మాట్లాడుకున్నారు. ఒక వైపు ఎల్.ఎం కొప్పుల ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎందరో నిరుపేదల ఆడపడుచుల పెళ్లిళ్లకు తోడుగా, పేదింటి విద్యార్థులకు అండగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్నేహలత రాజకీయాలకు దూరంగా ఉంటూ ప్రతినిత్యం దైవారాధన చేస్తూ తన ప్రజల బాగు కోరే గొప్ప మహిళ అనే అక్కడ చూసినవారు అనుకున్నారు.

## పోటీలు మహిళల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయి



ఎర్రుపాలెం జనవరి 13 ప్రజా పాలన ప్రతినిధి: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని క్రీడా పోటీలు మహిళల మధ్య ఐక్యతకు దోహదం చేస్తాయని జిల్లా రైతు సంఘం కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో బుధవారం నాడు డివైఎఫ్ఐ, ఐద్వా, సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలతో ఉత్సాహ భరితంగా ముగ్గుల పోటీలను మహిళా నాయకురాలు పెసర మల్లి ఇమెయిలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తోట సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గెలుపోటములను సమానంగా పంచుకోవాలని అన్నారు. ముగ్గుల పోటీలకు జడ్జిగా వాసిరెడ్డి రమాదేవి వ్యవహరించారు. ముగ్గుల పోటీలకు బహుమతులను కోకో కోలా కంపెనీ వారు స్పాన్సర్ చేశారు. మొదటి బహుమతి నాగమణి, రెండో బహుమతి మీనాక్షి, మూడో బహుమతి దీపిక, గెలుపొందారు. ముగ్గుల లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిని అందజేశారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను గ్రామ పంచాయతీ సర్పంచ్ మూల్పూరి స్వప్న, కోకో కోలా కంపెనీ సేల్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, డీలర్ మేడ భాను ప్రతాప్, తదితరులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, చేరుకుమల్లి కుమారి, గద్దల మహేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ పీడీ శివాజీపై చర్యలు తీసుకోవాలి: ఎంపీపీ కోల జమున



సారంగాపూర్, జనవరి 13 (ప్రజా పాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు కోల జమున అనుమతి లేకుండ మండల పరిషత్ కార్యాలయంలో సారంగాపూర్ స్పెషల్ ఆఫీసర్ అడిషనల్ ప్రాజెక్ట డైరెక్టర్ శివాజీ సమావేశం నిర్వహించడంతో ఎంపీపీ అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. ఇంతకు ముందు కూడ ఎంపీపీకి తెలియకుండనే శివాజీ సమావేశం నిర్వహించారని ఎంపిడిఓ ఆఫీసులో పని చేస్తున్న ఆఫీసర్ పైన విచారణ జరపడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. ఈ అధికారిపై స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ రవి దృష్టికి తీసుకెల్లుతానని ఈయనపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోరారు.

# వైరల్ అవుతున్న నాగార్జున నయాలుక్



ఈ మధ్య మన సినీయర్ హీరోలతో పాటు ఈ తరం స్టార్స్ కూడా వరుసగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తే ఆశ్చర్యపరుస్తున్నారు. ఒక సినిమా సెట్స్ పై వుండగానే వరుసగా సినిమాల్ని లైన్ లో పెట్టేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి నుంచి నేచురల్ స్టార్ వరకు ప్రతీ హీరో పరిస్థితి ఇలాగే వుంది. మరి కింగ్ నాగ్ మాత్రం ఊరికే వుంటారా... ఆయన కూడా స్పీడు పెంచేశారు. బంగార్రాజుతో జనవరి 14న ప్రేక్షకుల ముందుకొస్తున్న నాగార్జున మరో క్రేజీ చిత్రాన్ని ట్రాక్ లో పెట్టారు. బంగార్రాజు థియేటర్లలో సంక్రాంతికి సందడి చేయబోతుండటంతో నాగ్ తన తదుపరి చిత్రానికి రెడీ అయిపోయారు. కెరీర్లో తొలిసారి రాజు గారి గది -2 మూవీతో తొలి థ్రిల్లర్ లో నటించిన నాగార్జున తాజాగా ప్రవీణ్ సత్తారు డైరెక్షన్ లో ది ఘోస్ట్ పేరుతో ఓ మూవీ చేస్తున్నారు. అయితే ఇది హారర్ థ్రిల్లర్ మాత్రం కాదండోయ్ యాక్షన్ థ్రిల్లర్. ఇందులో కింగ్ నాగ్ కు జోడీగా సొనాల్ చౌహాన్ నటిస్తోంది. ముందు ఈ పాత్ర కోసం కాజల్ అగర్వాల్ ని అనుకున్నారు కానీ ఆమె ప్రెగ్నెంట్ కావడంతో అమలాపాల్ మెహ్రీన్ లు భారీగా డిమాండ్ చేయడంతో చివరికి సొనాల్ చౌహాన్ ని ఫైనల్ చేశారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పీ నార్త్ స్టార్ ఎంటర్ టైన్మెంట్ బ్యానర్స్ పై నారాయణ్ దాస్ నారంగ్ పుస్కూర్ రామ్మోహన్ రావు శరత్ మరార్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో వుంది. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో నాగార్జున కత్తిపట్టుకుని క్లీన్ షేవ్ తో హత్యలు చేస్తూ కనిపిస్తాడు. కానీ ఇందుకు పూర్తి భిన్నంగా ఈ మూవీలో నాగార్జున సరికొత్త గెటప్ లో మునుపెన్నడూ చూడని సరికొత్త మేకోవర్ తో కనిపించబోతున్నారని తెలుస్తోంది. రిటైర్డ్ రా ఏజెంట్ గా నాగ్ నటిస్తున్న ఈ మూవీలో ఆయన పాత్ర ఇదేనంటూ గుబురు మీసాలు గడ్డంతో కనిపిస్తున్న నాగార్జున స్టిల్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. ఇది ఎంత వరకు నిజమన్నది తెలియాలంటే మేకర్స్ వెల్లడించే వరకు వేచి చూడాల్సిందే.

## రౌడీ బాయ్స్ ట్రైలర్ చాలా ఇంట్రస్టింగ్ గా అనిపిస్తుంది: రష్మిక మందన్న



ఆశిష్ హీరోగా పరిచయం అవుతూ, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా హర్ష కోనుగంటి దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం రౌడీ బాయ్స్. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు మరియు శిరీష్ లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు, వీడియో లు, పాటలు విడుదల అయ్యి ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ చిత్రం పై నటి రష్మీక పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా రౌడీ బాయ్స్ ట్రైలర్ చూసినట్లు తెలిపారు. చాలా ఇంట్రస్టింగ్ గా ఉందని అన్నారు. అంతేకాక సినిమా లో నటించిన హీరో హీరోయిన్ లకు, నిర్మాతలకు, దర్శకుడు కి, చిత్ర యూనిట్ కి ఆల్ ది బెస్ట్ తెలిపారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా జనవరి 14 వ తేదీన విడుదల కానుంది.

# సీక్వెల్.. నేను రెడీ అంటున్న తమన్



నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్లో రూపొందిన మూడవ చిత్రం అఖండ ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అఖండ సూపర్ హిట్ లో సంగీత దర్శకుడు తమన్ పాత్ర కచ్చితంగా ఉందనడంలో సందేహం లేదు. తమన్ ఇచ్చిన బ్యాగ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది అంటూ విశ్లేషకులు మరియు సినీ ప్రేమికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలయ్య మాస్ యాక్షన్ కు తమన్ మాస్ బీట్స్ తో యాక్షన్ సన్నివేశాలు పిక్స్ లో ఉన్నాయి అంటూ కామెంట్స్ చేస్తున్నారు. నందమూరి అభిమానులకు ఫుల్ మాస్ మసాలా మ్యూజిక్ ను ఇచ్చిన తమన్ కు మంచి ప్రశంసలు అఖండ ద్వారా దక్కాయి అనడంలో సందేహం లేదు. బాలకృష్ణ మరియు తమన్ కాంబినేషన్లో ముందు ముందు మరిన్ని సినిమాలు వచ్చే అవకాశం ఉంది. ఇటీవల తమన్ మాట్లాడిన సందర్భంలో ఈ విషయాన్ని చెప్పుకొచ్చాడు. బాలకృష్ణ మరియు బోయపాటి కాంబోలో మరో సినిమా కూడా త్వరలోనే రాబోతున్నట్లుగా అధికారిక ప్రకటన వచ్చింది. ఆ మరో సినిమా అఖండ కు సీక్వెల్ గా రూపొందనుంది అని దర్శకుడు బోయపాటి శ్రీను ఇటీవలే పేర్కొన్నాడు. అఖండ కు కచ్చితంగా సీక్వెల్ అంటూ ఆయన చేసిన ప్రకటన ప్రస్తుతం సినీ వర్గాల వారికి మరియు నందమూరి అభిమానులకు సంతోషం కలిగిస్తుంది. సూపర్ హిట్ సినిమా సీక్వెల్ అంటే ప్రతి ఒక్కరికి కూడా కచ్చితంగా ఆసక్తి ఉంటుంది. అలాంటి ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులో భాగస్వామ్యం అయ్యేందుకు ఎవరికైనా ఆసక్తి ఉంటుంది. అందుకే సీక్వెల్ ప్రకటించిన వెంటనే నేను సిద్ధం అన్నట్లుగా తమన్ ప్రకటించాడు. బోయపాటి అఖండ సీక్వెల్ ను ప్రకటించడం... తమన్ నేను రెడీ అన్నట్లుగా ఒక మీమ్ పోస్టర్ సోషల్ మీడియాలో చేరింది. ఆ మీమ్ పోస్టర్ ను రీట్వీట్ చేసి తాను సిద్ధం అని అన్నట్లుగా బోయపాటికి మరియు బాలకృష్ణకు తమన్ ఒకే చెప్పకనే చెప్పాడు. ప్రస్తుతం బాలయ్య చేస్తున్న సినిమాల తర్వాత అఖండ సీక్వెల్ ను మొదలు పెట్టే అవకాశం ఉంది. బాలయ్య ఇప్పటికే గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఒక సినిమాను మొదలు పెట్టాడు. ఆ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వం లో మరో సినిమాను చేయాల్సి ఉంది. ఆ రెండు సినిమాల తర్వాత బోయపాటి దర్శకత్వంలో బాలయ్య సినిమా ఉంటుంది. ఈ గ్యాప్ లో అల్లు అర్జున్ తో బోయపాటి ఒక సినిమా చేయబోతున్నాడు. అంటే బాలయ్య అఖండ సీక్వెల్ ని మనం చూడాలంటే మరో మూడేళ్ళు అయినా వేచిచూడాల్సి ఉంటుందేమో. అఖండ సీక్వెల్ కు తమన్ మాస్ మోత వినాలంటే మూడేళ్ల వేచి చూడలన్నమాట.

# మహేష్ మేనల్లుడి కోసం చెర్రీ-రానా..!




సూపర్ స్టార్ కృష్ణ మనవడు .. మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరోగా పరిచయం అవుతున్నాడు. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ చిత్రం జనవరి 15న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. నేటి సాయంత్రం ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. ఈ వేడుకకు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్న సంగతి తెలిసిందే. ఈ ఈవెంట్ ని మరింత ప్రత్యేకంగా ఎలివేట్ చేసేందుకు మేకర్స్ బిగ్ ప్లానింగ్స్ సిద్ధం చేశారు. చరణ్ తో పాటు భళ్లాల దేవ రానా దగ్గుబాటిని కూడా అతిథిగా ఆహ్వానించారట. అంతేకాకుండా ఈ గ్రాండ్ ఈవెంట్ కు మహేష్ సన్నిహితుడైన స్టార్ డైరెక్టర్ లు కొరటాల శివ.. అనిల్ రావిపూడి .. శివ నిర్వాణ కూడా ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. హైదరాబాద్ పార్క్ హయత్ లో రాత్రి 07:30 గంటల నుంచి ఈ భారీ ఈవెంట్ జరుగుతుంది. గల్లా అశోక్ మంత్రి గల్లా జయదేవ్ కుమారుడు అన్న సంగతి తెలిసిందే. ఈ సంక్రాంతి రిలీజ్ సందర్భంగా తిరుమల తిరుపతి వెంకటేశుని మొక్కు తీర్చుకునేందుకు హీరో తన తండ్రి గారితో పాటు తిరుమలకు వెళ్లిన సంగతి తెలిసిందే. అందుకు సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అమర రాజా మీడియా అండ్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్పై పద్మావతి గల్లా నిర్మిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటించింది. వేణు శ్రీరామ్ దర్శకత్వం వహించారు. దిల్ రాజు సోదరుని కుమారుడు ఆశిష్ నటించిన రౌడీ బోయ్స్ తో పోటీపడుతూ హీరో బరిలో దిగుతున్న సంగతి తెలిసిందే. ఇద్దరు డెబ్యూ హీరోల నడుమ సంక్రాంతి పోటీ ఆసక్తికరంగా మారింది. విక్టరీ ఎవరిది? అన్నది తేలాల్సి ఉంటుంది.

# తమ్ముడు మీద ఉన్న ప్రేమను ఇలా చూపించిన మెగా హీరో



మెగా బ్రదర్స్ మేనల్లుళ్ళు అయినా వైష్ణవ తేజ్ మరియు సాయిధరమ్ తేజ్ లు హీరోలుగా ఇప్పటికే ప్రేక్షకులకు పరిచయం అయిన విషయం తెలిసిందే. వీరిద్దరు కూడా మెగా అభిమానుల మన్ననలు అభిమానాన్ని దక్కించుకున్నారు. ఉప్పెన సినిమాతో హీరోగా పరిచయమై మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన హీరోగా వైష్ణవ్ తేజ్ పేరు దక్కించుకున్నాడు. రెండవ సినిమా కొండపొలం సినిమాతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్న వైష్ణవ తేజ్ పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా అన్నయ్య సాయి ధరంతేజ్ సోషల్ మీడియా లో ఎమోషనల్ పోస్ట్ ని షేర్ చేశాడు. ఈ సందర్భంగా వైష్ణవ్ తేజ్ తన తమ్ముడు అయినందుకు లక్కీ అన్నట్లుగా సాయి ధరంతేజ్ పేర్కొన్నాడు. మై డియర్ విష్ణు బాబు అంటూ తన పోస్ట్ ని ప్రారంభించాడు. గత సంవత్సరం మన ఫ్యామిలీ కి ఒక అద్భుతమైన సక్సెస్ నీ ద్వారా దక్కింది. నీవు హీరోగా పరిచయం అవ్వడం మంచి విజయాన్ని దక్కించుకోవడం మా అందరికీ సంతోషాన్ని కలిగించింది. అయితే సంవత్సరం చివర్లో కలిగిన ఒక చిన్న విషాదం సమయంలో నీవు కుటుంబానికి అండగా నిలవడం ఆ సమయంలో నీవు చూపించిన బాధ్యత ప్రతి ఒక్కరిని మెప్పించింది. నేను హాస్పిటల్ లో ఉన్న సమయంలో నీవు చూపిన బాధ్యత ఎప్పటికీ మర్చిపోలేను. నీకు అన్నయ్య అయినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. నేను ఇంటికి తిరిగి వచ్చిన సమయంలో నీ కళ్ళల్లో ఆనందం చూశాను అంటూ వైష్ణవి తేజ్ కు సాయి ధరమ్ తేజ్ పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియ జేశాడు. ఇక వైష్ణవ్ తేజ్ మూడవ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. తమిళ అర్జున్ రెడ్డి దర్శకుడు గిరీశయ దర్శకత్వంలో ఆ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఇక సాయి ధరంతేజ్ ఇప్పుడిప్పుడే యాక్సిడెంట్ నుండి బయట పడుకున్నాడు. అతి త్వరలోనే షూటింగ్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉంది. మూడు సినిమాలను సాయి ధరంతేజ్ ఇప్పటికే లైన్ లో పెట్టాడు. అందుకు సంబంధించిన షూటింగ్ ఈ ఏడాదిలో ప్రారంభం అయ్యే అవకాశం ఉండగా.. ఇదే ఏడాది చివర్లో ఆ సినిమాల్లో ఒకటి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. తమ్ముడు పుట్టినరోజు సందర్భంగా సాయి ధరమ్ తేజ్ చేసిన పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమ్ముడుతో అన్నకు ఉన్న ప్రేమను ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు. మీ ఇద్దరి మధ్య ఇలాగే ప్రేమ అనురాగం ఎప్పటికి ఉండాలని కోరుకుంటున్నాము అంటూ మెగా ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## ఒటిటిలో "లక్ష్య" సినిమాకి భారీ స్థాయి రెస్పాన్స్.!




యంగ్ అండ్ టాలెంటడ్ హీరో నాగ శౌర్య హీరోగా నటించిన లేటెస్ట్ సినిమాల్లో ఒకటైన ఇండియాస్ ఫస్ట్ ఆర్చరీ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామా "లక్ష్య". కేతిక శర్మ హీరోయిన్ గా సంతోష్ జాగర్లపూడి తెరకెక్కించిన ఈ చిత్రం గత ఏడాది థియేటర్స్ లో రిలీజ్ అయ్యింది కానీ అనుకున్న స్థాయి విజయాన్ని అయితే అందుకోలేలపోయింది. దీనితో పాటుగా మరో సినిమా వరుడు కావలెను కి కూడా అదే పరిస్థితి. కానీ అనూహ్యంగా ఈ రెండు సినిమాలు భారీ స్థాయి రెస్పాన్సు ని ఓటిటి లో రిలీజ్ అయ్యాక అందుకోవడం విశేషం. వరుడు కావలెను మూడు రోజులకి గాను 50 మిలియన్ వ్యూస్ మినిట్స్ అందుకోగా.. లేటెస్ట్ గా "ఆహా" లో రిలీజ్ అయ్యిన లక్ష్య చిత్రానికి ఏకంగా నాలుగు రోజుల్లో 100 మిలియన్ వ్యూ మినిట్స్ అందుకొని మరో భారీ రికార్డు అందుకుంది. దీనితో బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాలు నాగ శౌర్య చిత్రాలు ఓటిటి లో సాలిడ్ హిట్ అయ్యాయని చెప్పాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com